ప్రజాశక్తి

ఆదివారం 21 డిసెంబర్ 2025 8 పేజీలు




గుంటూరు పల్నాడు


చిర్రావూరులో..


సత్తెనపల్లిలో

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నిరసన - రేపటి నిరసనల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చిర్రావూరులో రైతుసంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధ్యక్షతన నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లు ప్రతులను రైతు, కౌలురైతు సంఘాల నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కడుపు కొట్టే విధంగా ఉపాధి హామీ నిధులను పక్కదారి పట్టించడమే కాక, బడ్జెట్లోనూ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకుండా గ్రామీణ పేదలకు అన్యాయం చేసారని మండిపడ్డారు. గాంధీ పేరును తొగించి వికసిత్ భారత్ రోజ్ గార్ గ్రామీణ ఉపాధిగా పేరు మార్చటం జాతిపితను అవమానించడమే అవుతుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, గ్రామీణ పేదలకు 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జి.అప్పలస్వామి, రైతు సంఘం నాయకులు డి.వెంకటరెడ్డి, బి.గోపాల రావు, పి.సుబ్బారావు, ఎ.సూరిబాబు పాల్గొన్నారు.

రేపటి నిరసనను జయప్రదం చేయాలని

రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును రద్దు చేయడంతోపాటు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక పుతుంబాక భవన్‌లో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పి.సైదాఖాన్ అధ్యక్షతన జరిగింది. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం,మరియు దళిత ప్రజా సంఘాల నాయకులు

▶ 2లో



104 ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి-గుంటూరు

భవ్య హెల్త్‌కేర్ సర్వీసు 104 ఉద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఎంప్లాయిాస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు తగ్గించిన వేతనాలు, రద్దు చేసిన క్యాజువల్ లీవులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై భవ్య సంస్థ యజమాని వేధింపులు అరికట్టాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి చాట్ల రాంబాబుకు ఇచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వారిపై వేధింపులకు పాల్పడాలని చూస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకూ ఏ సంస్థ కూడా పే స్లిప్పులు ఇవ్వకుండా లేదని, భవ్య హెల్త్ కేర్ ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. ఐదేళ్ల దాటిన డ్రైవర్లకు శ్లాబ్ వేతనాలు చెల్లించాలన్నారు. డిఇఒలకు డ్యూటీలు విధించకుండా జీఓ ప్రకారం రూ.18500లు వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రజలకు అవసరమైన అత్యవసర మందులు 104 వాహనంలో అందుబాటులో ఉంచాలన్నారు. 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని పక్షంలో అన్ని సంఘాలతో కలిసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరంట్ల సురేష్‌కుమార్, శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, నాయకులు ఏడుకొండలు, సత్యరాజ్, బాలకృష్ణ, సాయిరాం, వెంకట్రావు, విజయ్ పాల్గొన్నారు. నిరసనకు 108 ఉద్యోగుల యూనియన్ జిల్లా కార్యదర్శి బాబు మద్దతు తెలిపారు.

కనుమరుగవుతున్న సేద్యం

వీక్షణం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో వ్యవసాయం కనుమరుగు కానుంది. రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా దసలవారీగా మరో 44000 ఎకరాలను భూ సమీకరణ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. భూ సమీకరణతో పాటు వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణ ద్వారా మరో 30 వేల ఎకరాల వరకు ప్రభుత్వం తీసుకునే అవకాశం ఉంది. అవుటర్ రింగ్ రోడ్డుకు గుంటూరు పల్నాడు జిల్లాల పరిధిలో దాదాపు పదివేల ఎకరాల భూమిని తీసుకునేందుకు జాతీయ రహదారులు అభివృద్ధి సంస్థ సన్నాహాలు ప్రారంభించింది. రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు కూడా ప్రభుత్వం పెద్దఎత్తున సేకరించనుంది. వీటితోపాటు రాజధాని విస్తరణలో భాగంగా అమరావతి, తాడికొండ పెదకూరపాడు మండలాల్లో 44000 ఎకరాల సమీకరణకు నిర్వహిస్తున్న కసరత్తులో భాగంగా ఇప్పటికే రైతుల నుంచి 16,666 ఎకరాల భూమిని తీసుకొని ఎందుకు ప్రభుత్వం సిఆర్‌డిఎకు అనుమతించింది. ఈ మేరకు ప్రస్తుతం తుళ్లూరు మండలంలోని మూడు గ్రామాలు, అమరావతి మండలంలో నాలుగు గ్రామాల్లో రైతులను ఒప్పించే ప్రక్రియ కొనసాగుతోంది. 16, 666 ఎకరాలతో పాటు 3500 ప్రభుత్వ భూములు కూడా ఈ సమీకరణలో కలవనున్నాయి.

ఇప్పటికే మొదటి విడత భూ సమీకరణలో రైతులనుంచి 34000 ఎకరాలు, ప్రభుత్వ భూములు 17 వేల ఎకరాలు రాజధాని నిర్మాణం నిమిత్తం తీసుకున్నారు. సమీకరించిన 44 ఎకరాలతో పాటు మరో 16 వేల ఎకరాలు ప్రభుత్వ భూములు వీటితో జతకానున్నాయి. రాబోయే నాలుగేళ్ల కాలంలో రాజధానికి గరిష్టంగా లక్ష ఎకరాల భూములను తీసుకుంటామని ఇటీవల మంత్రి నారాయణ నర్మగర్భంగా ప్రకటించారు. ప్రభుత్వ మొత్తం లక్ష ఎకరాలను తమ అధీనంలో ఒక తీసుకుంటే ఈ భూముల పరిసరాల్లో రియల్టర్లు మరో లక్ష ఎకరాల వరకు ప్లాట్‌ల నిమిత్తం కొనుగోలు చేసి వ్యాపార లావాదేవీలు నిర్వహించే అవకాశాలున్నాయి. మొత్తంగా గుంటూరు పల్నాడు జిల్లాల పరిధిలో రాజధాని అమరావతికి 50 కిలోమీటర్ల విస్తీర్ణంలో రెండు లక్షల ఎకరాల్లో వ్యవసాయం కనుమరుగు కానుంది.

ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు వస్తుందో ...ఏ ప్రాంతంలో ప్రభుత్వం భూములు తీసుకుంటుందో కొంత అస్పష్టత నెలకొంది. ప్రస్తుతం వస్తున్న కొత్త ప్రాజెక్టులు, మలి విడత భూ సమీకరణ తో జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్తంభించింది. ఐదు వేల ఎకరాల్లో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణంపై ఇంకా స్పష్టత రాలేదు. అమరావతి రైల్వే లైన్, అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే విషయంలోనూ అస్పష్టతే. రాజధానికి అవుటర్ రింగ్ రోడ్డు కోసం ఇప్పటికే 39 గ్రామాల్లో భూ సేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మలి విడత భూ సమీకరణ ప్రకటన తర్వాత రెండు జిల్లాల పరిధిలో క్రయవిక్రయాలు ఊపందుకుంటాయని ఆశించగా పరిస్థితి తారుమారైంది. మరోవైపు రాజధాని ప్రాంతంలో కూడా భూముల లావాదేవీలు గతంలో కన్నా తగ్గాయి. రాజధాని పరిధిలోని మందడం, తుళ్లూరు, ఆనంతవరం సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో లావాదేవీల్లో మందగమనం కొనసాగుతోంది. తాజాగా రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడంతో పాటు రెండు జిల్లాల పరిధిలోకి పలు ప్రాంతాల్లో కొన్ని ప్రాజెక్టులు వస్తున్నాయన్న సమాచారంతో భూములు, ప్లాట్స్ కొనుగోలుకు బేర సారాలు జరిగినా సేకరణ, సమీకరణపై ఇంతవరకు స్పష్టత రాలేదని, అందువల్ల లావాదేవీలు ఊపందుకోవడం లేదని చెబుతున్నారు. కొన్ని చోట్ల బయానా ఒప్పందాలు జరుగుతున్నాయి. అమరావతి, పెదకూరపాడు మండలాలు భూ సమీకరణ చేయాలని తీసుకున్న తర్వాతపల్నాడు జిల్లాలో లే అవుట్లు ఎక్కువగా వెలిసినా లావాదేవీలు నామమాత్రంగానే ఉన్నాయి. భూ యజమానులు వ్యాపారులు ధరలను భారీగా పెంచడం వల్ల సామాన్య ప్రజలు భూములు కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయింది.

(ఎ.వి. డి.శర్మ)



నిందితుణ్ణి నడిరోడ్డుపై నడిపించుకుంటూ కోర్టుకు

ప్రజాశక్తి - పొన్నూరు

పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఇంట్లో నిద్రిస్తున్న యువతిని ఓ యువకుడు కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడైన చింతలపూడికి చెందిన నల్లమోతు వరకుమార్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దీంతోపాటు నిందితుణ్ణి నడిరోడ్డుపై నడిపించుకుంటూ కోర్టుకు తీసుకెళ్లారు.



మలుపులు తిరుగుతున్న ప్రమాదం కేసు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఐదుగురు విద్యార్థుల దుర్మరణం ద్వారా సంచలనం సృష్టించిన చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం కేసు పలు మలుపులు తిరుగుతోంది. విద్యార్థులు మృతికి కారణమైన వెంకట నాయుడు గ్యాంగ్‌ను అరెస్టు చేసి పోలీసులు విచారణ చేయడం ప్రారంభించడంతో వారి నేరాలు అనేకం బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నరసరావుపేట రూరల్ పోలీసు పోలీస్ స్టేషన్‌కు వెంకట నాయుడు గ్యాంగ్ దొంగిలించిన 25 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్యాంగ్ వద్ద ఎవరు కార్లు కొనుగోలు చేశారు? ఎన్ని కార్లు విక్రయించారు? ఎంతకు విక్రయించారు? ఆ వాహనాలకు సంబంధించిన సమగ్ర వివరాలను పోలీసులు సేకరించడంతో పాటు వ్యవహారానికి సంబంధించి ఎస్ఐ, సిఐల పాత్ర గురించి ఆరా తీస్తున్నారు. మరికొన్ని కార్లను పోలీసులు స్వాధీనం చేసే అవకాశం ఉందని తెలిసింది. రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కార్లలో కొన్ని గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికిరాత్రి అక్కడ వదిలిపెట్టి వెళ్లినవి ఉండటం గమనార్హం.

డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించిన జంగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌ను టిడిపి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి శనివారం సందర్శించారు. హాస్పిటల్‌లో అందుతున్న సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను కొనియాడారు. పల్నాడు ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని విభాగాల్లో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బందిచే మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నరని హర్షం వ్యక్తం చేశారు. హాస్పిటల్‌లో అందిస్తున్న వైద్య సేవలు, అధునాతన వైద్య పరికరాలను పరిశీలించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకంతో పాటు ఇహెచ్ఎస్, అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల నగదు రహిత వైద్య సేవలు సమర్థవంతంగా అందిస్తున్నామని చెప్పారు. తరచు ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జంగా కృష్ణమూర్తికి వివరించారు.

దాడిపై మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నరసరావుపేట : నెల్లూరు పట్టణంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠీ ఝులిపించడం, మహిళలని కూడా చూడకుండా ఈడ్చిపడేసి అరెస్టులు చేయడం దుర్మార్గమని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అన్నారు. కార్మికులపై దాడిని ఖండిస్తూ నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం గత సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని ఆందోళన చేస్తున్న వారిపై దాడులు తగదన్నారు. మున్సిపల్ కార్మికుల సేవలు ప్రభుత్వం గుర్తించకపోవడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి జోక్యం చేసుకుని మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన సమ్మె కాలపు ఒప్పందాల అమలకు జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 10 రోజుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని, 60 ఏళ్లు నిండిన కారణంతో విధులకు ఆపిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మికుల ఆగ్రహానికి కూటమి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నిరసనలో జీవరత్నం, జాన్, వీర కుమార్, నరసింహారావు, ఏసు, చిన్న వెంకటేశ్వర్లు, చిన్నికృష్ణ, వెంకమ్మ, మల్లయ్య, యోహాను పాల్గొన్నారు.



అరటితోటలో ఆటో డ్రైవర్ హత్య

ప్రజాశక్తి- తాడేపల్లి



పట్టణంలోని అంజిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్లచెరువు వెంకట్రావు (32)ను సమీపంలోని అరటి తోటలో బండరాళ్లతో మోది హత్య చేశారు. గుంటూరు నగరానికి చెందిన వెంకట్రావు తొమ్మిదేళ్ల క్రితం తాడేపల్లి వచ్చి ఇక్కడే నివాసం ఉంటూ ఆటో నడుపుతున్నాడు. శనివారం ఉదయం తన ఇంటికి సమీపంలోని అరటి తోటలో అతని మృతదేహాన్ని గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించి అక్కడే నివసిస్తున్న వెంకట్ రెండవ భార్య శిరీషకు సమాచారం ఇచ్చారు. అక్కడికొచ్చిన ఆమె... గురువారం రాత్రి తన వద్ద నుండే బయటకు వచ్చాడని తెలిపారు. అనంతరం ఈ విషయాన్ని గుంటూరులో ఉండే వెంకట్ మొదటి భార్య అయిన సాయిదుర్గకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలికి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి వచ్చిన సాయిదుర్గ మాట్లాడుతూ.. గురువారం రాత్రి ఇప్పుడే వస్తానంటూ వెళ్లాడని, ఆటో కిరాయి కోసమని తాము అనుకున్నామని, శుక్రవారం ఉదయం ఫోన్ చేసినా ఎత్తలేదని, మధ్యాహ్నం చేయగా కలవలేదని తెలిపారు. వెంకట్‌ను అంజిరెడ్డి కాలనీకి చెందిన ముగ్గురు పాతకక్షల కారణంగా హత్య చేశారని రెండో భార్య శిరీష చెబుతుండగా, శిరీషే ఈ హత్య చేయించిందని మొదటి భార్య సాయిదుర్గ ఆరోపిస్తున్నారు. మృతుని తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు సిఐ వీరేంద్రబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడుతూ పేదలకు పని హక్కుగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం మార్చేసిందని అన్నారు. వ్యవసాయం సంక్షోభం వల్ల పని దినాలు తగ్గిపోయిన కాలంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు భరోసాగా ఉపాధి హామీ చట్టం నిలిచిందని చెప్పారు. పని హక్కుగా ఉన్న ఈ చట్టాన్ని పథకంగా మార్చి రద్దు చేసే కుట్రలు బిజెపి ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. పని చూపకపోతే ఇచ్చే నిరుద్యోగ భృతి, వేతనాల చెల్లింపులు ఆలస్యం అయితే ఇచ్చే నష్టపరిహారం, పని ప్రదేశాలలో ప్రమాదం జరిగితే చెల్లించిన అష్టపరిహారాలు సౌకర్యాలు కల్పించడానికి ఖర్చులు ఇచ్చే బాధ్యతను తాజా బిల్లు ప్రకారం రాష్ట్రాలపై పెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఉపాధి హామీ స్కీమ్ స్కాములు చేసుకోవడానికి పనికి వస్తుంది తప్ప పనిచేసే కూలీలకు ఉపయోగం లేదని అన్నారు. దీనిపై సత్తెనపల్లి తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరాహార దీక్షలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు డి విమల, జి.రజిని, కె.సుధారాణి, జి.బాలకృష్ణ, డి.అమూల్య, వీరబ్రహ్మం, ఆర్.పురుషోత్తం, పి.మహేష్, ఎం.నరసింహారావు, జె.రాజ్‌కుమార్, పి.సూర్యప్రకాశరావు, ఎ.వెంకటనారాయణ, డి.వెంకటేశ్వర్లు, పి.ప్రభాకర్, ఎ.ప్రసాద్‌రావు, ఆర్.పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.వేదాద్రి, దళిత సంఘాల నాయకులు జి.రవికుమార్ పాల్గొన్నారు.

రేపు నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వాపక్షమ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ, సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం కొత్తపేట మల్లయ్యలింగం భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమాశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.మాల్యాద్రి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరును తొలగించటం జాతిపితను అవమానించటమే అన్నారు. ముఖ్యంగా చట్ట సవరణ వల్ల గ్రామీణ పేదల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేయటానికే చట్ట సవరణ చేశారన్నారు. చట్టాన్ని పథకంగా మార్పు చేయటం ద్వారా పనికి గ్యారంటీ లేకుండా పోయిందన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా 20 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో కోట్ల మంది పేదలకు ఉపాధి దొరుకుతుందని, మౌలిక సదుపాయాలు కల్పించబడ్డాయని చెప్పారు. ఈ చట్ట సవరణ ద్వారా రాష్ట్రాలు భరించాల్సిన వాటా గతంలో 10 శాతం ఉంటే ఇప్పుడు 40 శాతానికి పెరిగిందన్నారు. దీని వల్ల రాష్ట్రాలపై భారం పడి, చట్టం అమలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 22న గుంటూరులో హిమని సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి అరుణ్, జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు పాల్గొన్నారు.



క్రీడల్లో జిల్లా పోలీసుల ప్రతిభ

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

44వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించిన 44వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి చెందిన ముగ్గురు ఏఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఒక హెూంగార్డు కలిపి మొత్తం ఆరుగురు పోలీస్ సిబ్బంది పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 18 పతకాలు (14 గోల్డ్, 3 సిల్వర్, 1 బ్రాంజ్) సాధించారు. 35ం, 45ం, 50ం, 55ం, 60ం వయస్సు విభాగాలలో నిర్వహించిన పరుగు, రేస్ వాక్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, హ్యామర్ త్రో, హైజంప్, హర్డిల్స్ వంటి వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని గుంటూరు జిల్లా పోలీస్ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఖ్యాతి తెచ్చారు. పతకాలు సాధించిన పోలీస్ సిబ్బందినీ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జ వకుల్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలసి, తాము సాధించిన విజయాల వివరాలను తెలియజేశారు.

పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్

350 మంది పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



క్రిస్మస్ సందర్భంగా కొన్నేళ్లుగా పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని వైసిపి పల్నాడు కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేటలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో డాక్టర్ గోపిరెడ్డి పాల్గొని క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 350 మంది పేదలకు చీరలు పంపిణీ చేసి నిర్వాహకులను అభినందించారు. పిఆర్ఆర్‌ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరసరావుపేట జడ్పిటిసి పి.చిట్టిబాబు, రామారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తతం చేస్తామన్నారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నేటి నుండి మంగళగిరి ప్రీమియర్ లీగ్-4

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో డిసెంబర్ 21 తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు జరగనున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను టిడిపి నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ టోర్నమెంట్‌లో 128 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. పథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.లక్ష నగదును ఇస్తారన్నారు.



కౌలు రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే : కౌలురైతు సంఘం

ప్రజాశక్తి - ఫిరంగిపురం: మండలంలోని గొల్లపాలెం, మేరికపూడి గ్రామాల్లో కౌలు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోగా ఇవి ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలని కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, సిఐటియు నాయకులు మస్తాన్‌వలి అన్నారు. గొల్లపాలెంలో చనిపోయిన కర్రీ బొల్లయ్య, మేరికపూడికి చెందిన షేక్ మస్తాన్ తమ పంటలకు మద్దతు ధరల్లేక, దెబ్బతిన్న పైర్లకు నష్టం వాటిల్లి అప్పులపాలయ్యారని, ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫ్యలమని అన్నారు. ఒక్కో మృతుని కుమారునికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, వారి పిల్లల చదువు బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు బాధిత కుటుంబాలను శనివారం పరామర్శించారు.

బెదిరింపు వల్లే ఆత్మహత్య

ప్రజాశక్తి - పెదకూరపాడు : కొంత ఆస్తి, డబ్బులు ఇవ్వకపోతే తప్పుడు కేసులు పెడతానని బెదిరించడంతో తన భర్త అనిల్ ఆత్మహత్య చేసుకున్నాడని భార్య రావులపాటి వీరలక్ష్మి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై గిరిబాబు శనివారం తెలిపారు. మండలంలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన అనిల్ అదే గ్రామానికి చెందిన తేనె అంకమ్మ అనే ఆమె పరిచయంగా ఉంటూ కొంతకాలం నుండి ఆమె బాగోగులు చూసుకోవాలని, ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండాలని వేధించారని, నిరాకరించినందున ఆమె బంధువుల్ని పిలిచి గొడవపెట్టుకుని బెదిరించడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగినట్లు తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
అద్దంకి
I.A.No:285/2021
I.A.No:803/2025
IN
A.S. No: /2021

Between:
కుప్పం అరుణకుమార్ మరియు మరియొకరు
... వాదులు
మరియు
కుప్పం రామమూర్తి మరియు కొందరు
.... ప్రతివాదులు

To
కుప్పం రామమూర్తి R-1 తండ్రి: సుబ్బారావు
R/o మంగళ దాస్ నగర్ 2nd లైన్ గుంటూరు
రైల్వే వ్యాగన్ షెడ్ వెనుక బజార్, గుంటూరు టౌన్
మరియు జిల్లా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నంబరు పిటిషన్ తాలూకా మీరు ఎన్నిసార్లు సమన్లు పంపిననుతీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 06-01-2026న ఉదయం 10.30 నిమిషాల నుండి 5.00 గంటలలోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
న్యాయవాదులు, అద్దంకి

ప్రత్తిపాడులో జిడిసిఎంఎస్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రైతులను కూటమి ప్రభుత్వం కంటికి రెప్పల కాపాడుతోందని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. శనివారం ప్రత్తిపాడు మండల కేంద్రంలో ది గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ బ్రాంచీని జీ.డి.సి.సి చైర్మన్ వడ్రాణం హరిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి జనసేన పార్టీ ఇంచార్జ కొర్రపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ జీడిసిసి కేంద్రం ప్రత్తిపాడులో ఏర్పాటు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర తెలుగు మీడియా కోఆర్డినేటర్ గింజు పల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో బ్రాంచీని ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.చైర్మెన్ వడ్రణం హరిబాబు మాట్లాడుతూ రైతులు చైర్మెన్ అవగానే రైతులకు ఎరువులు కొరత లేకుండా రైతులకు తోడ్పాటు చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో రైతులకు ఆర్ ఎస్ కే ద్వారా ఇవడం జరుగుతుంది అన్నారు. నియోజక వర్గంలో 7 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా మొత్తం 50 కేంద్రాలు ఉంటే ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఖరీఫ్ సీజన్లో యూరియా వాడకం ఎక్కువగ వాడుతున్నారు. అంత వాడకూడదు కాబట్టి తగిన మోతాదులో మాత్రమే వాడాలని సూచించారు. ధాన్యం సేకరణలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుకి ఏం చేశారు ఇప్పుడు ఏం చేశారు. కాల్వలో నీళ్ళు వచ్చేవీ కావు,కానీ ఇప్పుడు కాల్వలు బాగు చేసి చివరి పంట వరకు నీళ్ళు అందిసున్నామన్నారు. నిమ్మగడ్డ వారి సొసైటీలో ఒక్క మచ్చ చూపించినా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. 7 సొసైటీకి సంబంధించి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గతంలో రైతుకి సున్నం పెడితే కూటమి ప్రభుత్వం అన్నం పెడుతుంది అన్నారు.అభివద్ధి లో గుంటూరు చానల్ కి 360 కోట్లు కాకుండా 700 కోట్లు నియోజక వర్గానికి తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెల్లుతుంది అన్నారు.రైతాంగానికి చంద్రబాబు తీసుకునే నిర్ణయం వెంటనే పవన్ కల్యాణ్ కూడా ఎకిభావిస్తున్నారు అన్నారు. గుంటూరు లో రైతులు యూరియా ఎక్కువ వాడుతున్నారు కాబట్టి యూరియా తగ్గించి భూమి సారాన్ని కాపాడు కుందామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,డైరెక్టరులు, కూటమి నాయకులు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

ప్రజాశక్తి- తాడేపల్లి

యూపీహెచ్‌సీ డ్రైవర్స్ కాలనీ, తాడేపల్లి పరిధిలో ఆదివారం పల్స్ పోలియో టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైద్య అధికారి డా.మానస మంజరి తెలిపారు 0 నుండి 5 ఏళ్ల లోపు వయస్సు గల చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని చెప్పారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
అద్దంకి
I.A. No: 905/2024
I.A. No:285/2021
I.A. No:804/2025
IN
A.S. No: /2021

Between:
కుప్పం అరుణకుమార్ మరియు మరియొకరు
... వాదులు
మరియు
కుప్పం రామమూర్తి మరియు కొందరు
.... ప్రతివాదులు

To
కుప్పం రామమూర్తి R-1
తండ్రి సుబ్బారావు
R/o మంగళదాస్ నగర్ 2nd లైన్,గుంటూరు
రైల్వే వ్యాగన్ షెడ్ వెనుక బజార్, గుంటూరు టౌన్
మరియు జిల్లా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నంబరు పిటిషన్ తాలూకా మీరు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది:06-01-2026న ఉదయం10.30 నిమిషాల నుండి 5.00 గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
న్యాయవాదులు, అద్దంకి

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
అద్దంకి
I. A. No: 907/2024
I. A. No:285/2021
I. A. No:802/2025
A. S. No: /2021

కుప్పం అరుణకుమార్ మరియు మరియొకరు
... వాదులు
మరియు
కుప్పం రామమూర్తి మరియు కొందరు
.... ప్రతివాదులు

To
కుప్పం రామమూర్తి తండ్రి సుబ్బారావు
R/o మంగళ దాస్ నగర్ 2nd లైన్ గుంటూరు
రైల్వే వ్యాగన్ షెడ్ వెనుక బజార్, గుంటూరు టౌన్
మరియు జిల్లా.

పై నంబరు పిటిషన్ తాలూకా మీరు ఎన్నిసార్లు సమన్లు పంపిననుతీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది06-01-2026న ఉదయం 10.30 నిమిషాల నుండి 5.00 గంటలలోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
న్యాయవాదులు,అద్దంకి

ఉపాధ్యాయులకు యుటిఎఫ్ బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి పెదకూరపాడు :ఉపాధ్యాయులకు యూటీఎఫ్ సీనియర్ నాయకులు బెల్లం కొండ శివశంకర రావు ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేశారు. శనివారం మండలంలోని తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఏవి సతీష్ కుమార్, సహాధ్యక్షులు హభీ ఉన్నిసా, మండల కార్యదర్శిలు శంకరయ్య, సిహెచ్ సుబ్బారావు, అధ్యక్షులు జె నరేష్ బాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
అద్దంకి
I. A. No: 906/2024
I. A. No:285/2021
I. A. No:801/2025
IN
A. S. No: /2021

కుప్పం అరుణకుమార్ మరియు మరియొకరు
... వాదులు
మరియు
కుప్పం రామమూర్తి మరియు కొందరు
.... ప్రతివాదులు

To
కుప్పం రామమూర్తి **R-1**
తండ్రి సుబ్బారావు
R/o మంగళదాస్‌నగర్ 2nd లైన్ గుంటూరు
రైల్వే వ్యాగన్ షెడ్ వెనుక బజార్,
గుంటూరు టౌన్ మరియు జిల్లా.

పై నంబరు పిటిషన్ తాలూకా మీరు ఎన్నిసార్లు సమన్లు పంపిననుతీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 06-01-2026న ఉదయం 10.30 నిమిషాల నుండి 5.00 గంటలలోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
న్యాయవాదులు,అద్దంకి

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి యూనిఫామ్ పాదరక్షలు శుభ్రంగా చూసుకోవాలని గోళ్లు కత్తిరించుకోవాలి, హెయిర్ కటింగ్ చక్కగా ఉండేలా చూసుకోవాలి, టాయిలెట్స్‌కి వెళ్లి వచ్చిన తర్వాత భోజనం చేసే ముందు చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పలు సూచనలు చేశా రు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎం రాంబాబు వై ఫాతిమా మర్రెడ్డి వి శ్రీనివాస రావు కే సురేష్ ఉన్నారు.

మహరాజ శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
S.O.P.No. 109/2025.

Between
1) Shaik Esub S/o late Kareem R/oDoor no.7-228, Near Brahmmamgari Temple, NarnevariVeedhi, Peda Bazaar, Inkollu village.
2) Shaik Shahina w/o late KaleshaVali near Old Masque, Bapatla town, Bapatla District.
3) Shaik MastanVali S/o late KaleshaVali Jamedarpeta, Bapatia town, Bapatla.
4) Shaik Abdul Rahman S/o late KaleshaVali Jamedarpeta, Bapatla town, Bapatla.
5) Plaintiff is Shaik Malim w/o Syed Sardar Painters Colony, Bapatla town, Bapatla District.
6) Plaintiff is Shaik Kousar w/o Shaik Salavuddin Near New Masque, Ward no.8, Saradapuri Colony."Bapatia town, Bapatla District...Petitioners"?

V/s

1) Shaik Abdul Rajak S/o late Kareem Jamedarpeta, Near Old Mosque, 8th Ward, Bapatla town, Bapatla District.
2) Shaik Dilshad w/o Karimullah Door no. 10-15,Nandimullayapalem, Chandolu, Pitlavanipalem Mandal, Bapatia town.
3) Shaik Abdul Khadar s/o Abdul Rajak Door no.2-2-44/A, Jamedarpeta, Near Old Mosque,8th Ward, Bapatla town, Bapatla District.
4) Superintendent of Post Offices, Tenali Division, having Office at Tenali Town, Guntur District.
5) Post Master, Indian Post Office, Railpeta Branch, Having Office at Railpeta, Bapatla town, Bapatla District.
6) Post Master, Head Post Office, Bapatla, having Office at Near Clock Tower, Bapatla town.

...Respondent.

పై నెంబరు S.O.P No. 109/2025 న పిటిషనర్లు బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో Succession Certificate కోసం ఈపిటీషను దాఖలు చేసుకుని ఉన్నారు. శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు పబ్లిష్ చేయమని ఆర్డరు వేసినారు.

కావున పైన చూయించిన పిటీషనర్లు మరియు రెస్పాండెంట్స్ కాకుండా ఇంకా ఎవరైనా వారసులు ఉన్న యెడల మీరు ది : 30- 12 -2025వ తేదీన బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ తరఫు లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమును తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//
వాయిదా తేదీ:30-12-2025
ఇట్లు : రామినేని వెంకటేశ్వర్లు
B com,BL. అడ్వకేట్ బాపట్ల.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - కొల్లిపర

దాతల వికరణ విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతుందని తహశీల్దార్ సిద్ధార్థ అన్నారు. శనివారం కొల్లిపర సాల్వే షణ ఆర్మీ చర్చిలో నిర్వహించిన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగాపే లవ్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పి.రవికుమార్ పదో తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామగ్రిని అందజేశారు కార్యక్రమంలో రెవ. పాస్టర్ జాన్ మార్క్, దుగ్గిరాల యూనిట్ ఏపీ ఎన్జీవో కార్యదర్శి వేముల లక్ష్మి, జయప్రద, గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, విజయ కుమారి పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి.నెం.11/2025

బిట్వీన్:
అడుసుమల్లి లక్ష్మీ నాంచారమ్మ .... పిటీషనరు
మరియు
దున్న రాముడు వగైరాలు .... రెస్పాండెంట్లు,
3వ రెస్పాండెంటు: కుదేటి(Kudeti) ఆదిలక్ష్మి, భర్త.శ్రీనివాస రావు, నివాసం:చక్రాయపాలెం గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు క్రెడిటార్ ఐ.పి.లో 3వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.22-12-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది: 22-12-2025
పరిశా రవీంద్ర బాబు, ఎమ్.వెంకటేశ్వ రావు
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.
సెల్ నెం: 9848356442

IN THE COURT OF THE HON'BLE I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: GUNTUR
O.S. NO. 292 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND
1). Lakshmi Devi Mahila Podupu Sangham, Rep. by it's President Bellapu Sandhya Rani, W/o. Pothu Raju & Secretary Rudrupati Agnes, W/o. Innyasi, R/o. Door No. 5-64-66, 2/21 Lane, Brodipet, Guntur-522001.
2). Bellapu Sandhya Rani, W/o. Pothu Raju, Age about 43 Years, R/o. Door No.5-64-66, 2/21 Lane, Brodipet, Guntur-522001.
3). Rudrupati Agnes, W/o. Innyasi, Age about 43 Years, Occ: Secretary of Group, R/o. Door No.4-13-107/8, 1st Lane, Anjaneyapeta, Koretipadu, Guntur, Guntur District -522007.
4). Pachala Jaya Vani, W/o. Rama Rao, Age about 38 Years, R/o. Door No.4-12-228/A/1, 1st Lane, Mutyalareddy Nagar, Amaravathi Road, NTR Colony, Guntur, Guntur District - 522006.
5). Pachala Mariyamma, W/o. Yesuratnam, Age about 38 Years, R/o. Door No.1-64-21, 4/20 Lane, Brodipet, Guntur, Guntur District-522001.
6). Pachala Renuka, W/o. Prabhu Dasu, Age about 38 Years, R/o. Door No.4-13-137/8, 1st Lane, Anjaneyapeta, Koretipadu, Guntur, Guntur District-522007.
7). Vericherla Kumari, W/o. Bhaskara Rao, Age about 38 Years, R/o. Door No.2-65-50, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522001.
8). Maddu Lurdhamma, W/o. Mariyadasu, Age about 38 Years, R/o. Door No.4-5-155, 1st Lane, Arundhati Nagar, Amaravathi Road, Guntur, Guntur District-522002.
9). Pachala Mary, W/o. Rajesh, Age about 48 Years, R/o. Door No.4-16-226/A/1, 1st Lane, Mutyalareddy nagar, NTR Colony, Amaravathi Road, Guntur, Guntur District-522006.
10). Kalamgi Chinnammayi, W/o. Koteswara Rao, Age about 38 Years, R/o. Door No.4-14-177/8, 1st Lane, Anjaneyapeta, Koretipadu, Guntur, Guntur District -522007.
11). Jastati Elishamma, W/o. Narasimha Rao, Age about 43 Years, R/o. Door No.1-64-26, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District -522001. ..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.06.01.2026** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.06.01.2026
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు
వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్,
ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

IN THE COURT OF THE HON'BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: GUNTUR
O.S. NO. 298 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND
1). Lakshmi Mahila Podupu Sangham, Rep. by it's President Rebbarapu Anasurya, W/o. Venkatramaiah & Secretary Miriyala Lakshmi, W/o. Srinivasa Rao, R/o. Door No.6-79-1, 1/2 Lane, Kothapet, Brodipet, Guntur-522001.
2) Rebbarapu Anasurya, W/o. Venkatramaiah, Aged 38 Years, R/o. Door No.6-79-1, 1/2 Lane, Kothapet, Brodipet, Guntur-522001.
3). Miriyala Lakshmi, W/o. Srinivasa Rao, Aged about 33 Years, Occ: Secretary of Group, R/o. Door No.4-8-22, 2/4 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
4). Adapala Durga Malleswari, W/o. Suresh Babu, Aged about 35 Years, R/o. Door No.1-62-51, 5/6 th Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
5). Jangalapalli Rama Devi, W/o. Anjaneyulu, Aged about 35 Years, R/o. Door No.4-9-32, 1/5 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
6). Bojja Nagamani, W/o. Rajesh, Aged about 34 Years, R/o. Door No.7-17-24, 7/1 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
7). Sivaratri Vardhini, W/o. Pradeep, Aged about 39 Years, R/o. Door No.4-10-42, 2/5 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
8). Jangalapalli Lakshmi Prasanna, Aged 43 Years, W/o. Chennakesava, R/o. Door No.4-16-36, 2/2 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
9). Chintakayala Krishna Kumari, Aged 33 Years, W/o. Venkata Ananta Kumar, R/o. Door No.4-16-28, 5/2 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
10). Jangalapalli Padmavathi Aged 43 Years, W/o. Hari Babu, R/o. Door No.4-9-32, 5/1 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001.
11). Vallaparapu Hanumayamma, Aged 45 Years, W/o. Srinivasa Rao, R/o. Door No.9-30, 9/3 Lane, Kothapet, Brodipet, Guntur, Guntur District-522001. ..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన పైన తెలిపిన వారిలో 1 నుండి 4వ వారులు మరియు 8 నుండి 11 వ వారులు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు **ది.22.12.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.22.12.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడిపేట బ్రాంచి, గుంటూరు
వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్,
ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

ఉపాధిని దెబ్బకొట్టి పేదల ఉసురు తీస్తున్న మోడీ



ప్రజాశక్తి - క్రోసూరు

కూలీలకు, పేదలకు పట్టెడన్నం పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చడం ద్వారా బిజెపి ప్రభుత్వం పేదల ఉసురు తీస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. ఈ మేరకు స్థానిక అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల సెంటర్లో నూతన చట్ట ప్రతులను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నాలో సుబ్బారావు మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఒత్తిడితో యుపిఎ-1 ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం ఈ 20 ఏళ్లలో పేదలకు ఆర్థికంగా అండగా ఉందని, పనుల్లేని రోజుల్లో పనులు కల్పించిందని చెప్పారు. పట్టణాలకూ దీన్ని విస్తరించడం, పనిదినాలను 200 రోజులకు, కూలిని రూ.600కు పెంచడం వంటి డిమాండ్లు ఒకవైపు వస్తుంటే మోడీ ప్రభుత్వం మాత్రం అసలు చట్టాన్నే నిర్వీర్యం చేసిందని విమర్శించారు. నూతన చట్టంలో పని దినాలను 125 రోజులకు పెంచినా బడ్జెట్ మాత్రం పెంచలేదని, రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని వేయడం పేదల ఉసురు తీసుకోవడమేనని అన్నారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90:10 నిష్పత్తిలో నిధులు వాటా ఉంటే ఇప్పుడు దాన్ని 60:40గా మార్చారని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేరు మార్చి పేరులో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాతో మతోన్మాదాన్ని ప్రజలకు ఎక్కించాలని చూడటం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామ గ్రామాన పేదలు, కూలీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి ఐదు నెలలైనా చాలా మందికి ఇప్పటికీ కూలివ్వలేదని, పండగల వస్తున్న సందర్భంగానైనా ఇస్తారే మోనని వారంతా నిరీక్షిస్తున్నారని చెప్పారు. ఉపాధి హామీ రక్షణ కోసం పేదలతోపాటు మేధావులు, అభ్యుదయ వాదులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు టి.హనుమంతరావు, జి.మహేష్, సిహెచ్.యేసయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, కెకె రెడ్డి, నాగసంధ్య, పి.అశోక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారిలోని వై జంక్షన్‌లో బిల్లు ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ, అధ్యక్షులు జి.పిచ్చారావు మాట్లాడుతూ కొత్త చట్టం వల్ల ప్రజలు ఇబ్బంది పడడంతో పాటు పథకం నిర్వీర్యం అవుతుందన్నారు. సంఘం మండల అధ్యక్షుడు ఇ.అప్పిరెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు జి.చిన్ని, సిహెచ్.కోటేశ్వరరావు, ఎ.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రాజు, బి.కోటయ్య పాల్గొన్నారు.





ప్రజాశక్తి - వినుకొండ

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడిఒ పుట్టారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఆర్.మునివెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, శివరామకృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

ఉపాధి హామీ పథకానికి సవరణల పేరులతో కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, బిల్లును వెంటనే వెనిక్కి తీసుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా పార్టీలు, సంఘాల నాయకులు సత్తెయ్య, ఎం.నాగేశ్వరరావు, కె.రంగనాయకులు, టి.నాగేశ్వరరావు శనివారం విలేకర్లతో మాట్లాడారు.



ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శ్మశాన వాటిక సమస్యపై సిపిఎం వినతి

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని చేజర్ల గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం ఎంపిడిఒ కాశయ్యకు సిపిఎం నాయకులు శనివారం విన్నవించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటిక లింగాలదిన్నెలో తుమ్మచెట్లు పెరిగి నడవడానికే దారిలేదని, అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. శ్మశానం చుట్టూ ప్రహరీ నిర్మించి, బోరు వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఇ.అప్పిరెడ్డి, లక్ష్మారెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

బీహార్ సిఎం నితీష్ క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి - బొల్లాపల్లి

మహిళా డాక్టర్ హిజబ్‌ను లాగిన బీహార్ సిఎం నితీష్‌కుమార్ చర్యను ఆవాజ్ తీవ్రంగా ఖండించింది. లౌకికతత్వం అంశంపై వినుకొండలోని సిపిఎం కార్యాలయంలో ఆవాజ్ కమిటీ సమావేశం చాంద్‌బాషా అధ్యక్షతన నిర్వహిరం నిర్వహించగా ఆవాజ్ నాయకులు కరిముల్లా మాట్లాడుతూ తన చర్యపై నితీష్‌కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించే శక్తులను నిలువరించేందుకు ప్రజలంతా కదలాల న్నారు. సమావేశంలో హుస్సేన్, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.



పల్స్ పోలియోపై జెడ్‌పి విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - కారంపూడి

ఆదివారం జరగనున్న పల్స్‌పోలియోపై ప్రజల్లో అవగాహన కోసం స్థానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. వైద్యఅధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ లక్ష్మి మౌనిక మాట్లాడుతూ రెండు చుక్కలు చిన్నారుల జీవితానికి వెలుగులు అని, ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సూపెర్వైజర్ మల్లయ్య, స్కూల్ హెచ్‌ఎం శేషిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఎం.లాలునాయక్, హెల్త్ సూపెర్వైజెర్ పఠాన్ మస్తాన్‌వలి, ఆశ వర్కర్లు లక్ష్మిదేవి, అనురాధ పాల్గొన్నారు.

పాడిగేదెల కొనుగోలుకు రూ.5.58 కోట్లు

558 మంది మహిళా సమాక్య సభ్యులకు మెగా చెక్కును అందించిన ఎమ్మెల్యే



ప్రజాశక్తి - రాజుపాలెం

మహిళా సమాఖ్య సంఘ సభ్యులు 558 మందికి రూ.5.58 కోట్లతో పాడి పశువుల కొనుగోలు నిమిత్తం చెక్కులను స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు వైసిపిపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలతో మహిళలు మరింతగా ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డి.నాగేశ్వరరావు, పీడీ ఝాన్సీరాణి, ఎపిఎం శివకుమార్, నరసింహారావు, నరసయ్య, సాంబశివరావు పాల్గొన్నారు.

చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో బట్రాజు కార్పొరేషన్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వరరాజు, నాయ కులు మస్తాన్ వలి, వై.రామస్వామి, కె.కాశీవిశ్వనాథం, డి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బీమా సౌకర్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పారిశుధ్య కార్మికులకు కూటమి ప్రభుత్వం రూ.కోటి ప్రమాద బీమా కల్పిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. సత్తెనపల్లి పట్టణం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు సహకరించాలని కోరారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పెంచాలన్నారు. పారివుధ్య కార్మికుల సమస్యల పరిష్కా రానికి కృషి



క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే

కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని శరభయ్య స్కూల్ క్రీడా మైదానంలో సన్నీ మాథ్యు మెమోరియల్ క్రికెట్ పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుఢ్యానికి దోహదపడతాయని చెప్పారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

గర్భిణి మృతిపై సమగ్ర విచారణ చేయాలి

పల్నాడు జిల్లా కలెక్టర్‌కు వైసిపివినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని ఏరియా ఆస్పత్రిలో కాన్పుకోసం వచ్చి మృతి చెందిన మాచర్లకు చెందిన సాగరమ్మ విషయంలో ఆమె ప్రాణానికి రూ.4.50 లక్షలు ఖరీదు కట్టిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగరమ్మ మృతిపై అనేక అనుమానాలున్నాయని, తక్షణ మే విచారణ కమిటీ వేయాలని కోరారు. మృతి ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య ఫలితమేనని ఆరోపించారు. సాగరమమ్మ కాన్పుకు మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా రక్తం తక్కువగా ఉండడంతో వైద్యుల సూచనతో నరసరావుపేటకు తీసుకురాగా ఈ నెల 17న ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీసిన కొద్దిసేపటికే మృతి చెందినట్లు చెప్పారు. సాగరమ్మ మృతి చెందిన వెంటనే ఈ కేసులో ముద్దాయిగా ఉన్న ఒక విలేకరి వచ్చి మృతు రాలి కుటుంబ సభ్యులను సంప్రదించి రూ.4.50 లక్షలు ఇచ్చి కేసు లేకుండా రాజీ చేశారన్నారు. ఇటీవల మహిళకు ఆపరేషన్ సందర్భంలో సర్జికల్ బ్లేడును కాలిలోనే పెట్టారని, దీనిపై ఇప్పటికే రాష్ట్ర స్థాయి విచారణ కమిటీ వేసినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారని అన్నారు.



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దిగుబడులను పరిశీలిస్తున్న రైతులు, కంపెనీ ప్రతినిధులు

ఆస్కార్‌తో ఆరోగ్యవంతమైన దిగుబడులు

పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యవంతమైన పంట దిగుబడులకు నాగార్జున కంపెనీ పురుగు మందులు వినియోగించాలని రైతులకు కంపెనీ ప్రతినిధులు సూచించారు. రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో శనివారం నాగార్జున కంపెనీకి చెందిన తెగుళ్ల మందు 'ఆస్కార్' పిచికారీ చేసిన రైతు షేక్ కరిముల్లా పొలంలో క్షేత్ర పరిశీలన చేపట్టారు. అనంతరం రైతులకు నిర్వహించిన సదస్సులో ప్రతినిధులు మాట్లాడుతూ వరిలో వచ్చే ప్రధాన తెగుళ్లపై 'ఆస్కార్' పని చేసిన తీరు. రైతు కరిముల్లా తీసుకున్న జాగ్రత్తలు 'ఆస్కార్' పిచికారీకి ముందు పిచికారీ తర్వాత వచ్చిన ఫలితాలు, తెగుళ్ల నివారణ గురించి వివరించారు. ఈ అంశాలపై తన అనుభవాలను రైతు కరిముల్లా చెప్పారు. ఆస్కార్ మందు పిచికారీ చేసిన పొలంలో తెగుళ్ల అదుపులో ఉండడంతో పాటు గింజ దృఢత్వంగా ఉందని, తద్వారా దిగుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ పవన్ కుమార్, ఎఎస్‌ఎం రామాంజనేయులు, విప్పర్ల పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.


గుడివాడ


దుగ్గిరాలలో


ఫిరంగిపురంలో

ఉపాధి హామీ చట్ట సవరణపై సిపిఎం ప్రజాసంఘాల నిరసన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గొంతు నులిమి సిసలైన గాడ్సే వారసులుగా నిరూపించుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం తెనాలి మండలం గుడివాడ గ్రామంలో 2025 ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బిల్లు కాపీలను వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. అప్పారావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 2005 ఉపాధి హామీ చట్టం స్థానంలో విబిజి రాంజీ 2025 పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలకు చీకటి రోజుల మిగిల్చిందని తెలిపారు. మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చిన తర్వాత వలసలు తగ్గాయని, గ్రామీణ పేదల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో దేశం మొత్తం స్తంభించినప్పుడు గ్రామీణ పేదలను ఈ ఉపాధి హామీ చట్టం ఆకలితీర్చిందాని, అటువంటి ఉపయోగకరమైన చట్టాన్ని మార్పు చేసి పేదలకు నష్టదాయకమైన 2025 గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ పథకం తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. 2025 ఉపాధి చట్టంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 శాతం నిధులు కేటాయిస్తే సరిపోయేదని ప్రస్తుతం తీసుకొచ్చిన కొత్త చట్టంలో కేంద్రం 60 శాతం నిధులు కేటాయిస్తే రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలని ఇది రాష్ట్రాలపై పెనుమారం పడుతుందని, దీనితో నిధులు లేక ఉపాధి హామీ చట్టం నీరు గారే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ములకా శివ సాంబిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్రే గగారియన్, కంచర్ల మరియ దాసు, కర్రె కుమార్, చీలి మరియు దాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : మహాత్మా గాంధి ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు నిరసనగా మండల కేంద్రం దుగ్గిరాలలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలు చేయాలని వికసిత రాంజీరామ్ పేరుతో వచ్చిన చట్టం రద్దు చేయాలని నినాదాలు చేసి కర పత్రాలను దగ్ధం చేశారు . కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జెట్టి బాలరాజు, జి శ్రీనివాసరావు సయ్యద్ కరీముల్లా సత్యానంద్ జి సుబ్బారావు జి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రక్షించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్ గార్ అండ్ అజీవక కమిషన్ గ్రామీణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బేతపూడి గ్రామంలోని ఉపాధి హామీ కార్మికులు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఉపాధి హామీ కొత్త బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చెవుల నాగరాజు ప్రసంగించారు. నాయకులు కే. కోటేశ్వరరావు, అధ్యక్షులు దార మల్లేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

బిసి హాస్టళ్లలో సమస్యను పరిష్కరించాలి

మంత్రి సవితకు సంఘం నాయకులు కేశన వినతి

ప్రజాశక్తి మంగళగిరి



రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్ళ విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు, ప్రభుత్వ హాస్టళ్ల-గురుకులాలలో పనిచేసే ఉద్యోగుల సమస్యలు, రిటైరైన బీసీ ఉద్యోగుల దీరకాలికంగా పెండింగ్ లో ఉన్న ఏసీబీ,విజిలెన్స్ కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బీసీ సంఘం నాయకులతో కలసి బీసీ శాఖ మంత్రి ఎస్ సవితను కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 1,110 ప్రభుత్వ బీసీ హాస్టళ్లు అరకొర వసతులతో నిర్వహించబడుతున్నాయని, వాటిలో 450 హాస్టళ్లు అద్దె భవనాలలో నిర్వహించబడుతున్నాయని,వాటి స్థానంలో అన్ని మౌలిక వసతులతో శాశ్వత ప్రభుత్వ భవనాలు వెంటనే నిర్మించాలని కోరామన్నారు. 384 వసతి గ హ సంక్షేమ అధికారి (గ్రేడ్-2) పోస్టులు ఖాళీగా ఉండట ంతో, సర్వీసులో ఉన్న వారినే ఆ హాస్టళ్ళ బాధ్యతలు అప్పగిం చిన చోట్లనే, ఇటీవల పలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయని తెలిపామన్నారు. అందుకు ఆ 384 ఖాళీ గ్రేడ్-2 అధికారుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరామన్నారు. అలాగే ప్రస్తుత పెరిగిన మార్కెట్ రేట్లకు అనుగుణంగా,డైట్- కాస్మొటిక్ చార్జీలను పెంచి,బీసీ విద్యార్థుల నాదుకోవాలని కోరామన్నారు.

గంజాయి మహమ్మారిని తరిమి కొట్టాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని అబ్బినేనిగుంటపాలెం శ్రీ మాకినేని రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గంజాయి మరియు ఇతర మాదకద్రవ్వాల మహమ్మారి బారిన విద్యార్థులు పడకుండా విద్యార్థులలో మరియు వారి తల్లిదండ్రులకు చైతన్యం కలిగించే పోస్టర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనగ జగదీశ్వరావు మరియు యూటీఎఫ్ పెదనందిపాడు అధ్యక్షులు ఎ. రత్న కుమార్ ,మహిళా కార్యదర్శి కే. కల్పన ఆవిష్కరించారు. గంజాయికి విద్యార్థులను దూరం చేద్దాం రాష్ట్ర భవిష్యత్ ను కాపాడుకుందాం అనే నినాదంతో ఉపాధ్యాయ సమస్యల పట్ల మాత్రమే కాకుండ సామాజిక బాధ్యత తో సామాజిక చైతన్యం కలిగించే కార్యక్రమాలను యూటిఎఫ్ చేపట్టిందని మండల అధ్యక్షులు రత్న కుమార్ తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల గోపాలచార్యులు, జ్యోతి, యురేక, అంటోని, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పత్తి పైరుపై దుమ్ము

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని పెదపరిమిలో ప్రధాన రహదారి పక్కన పత్తి చేలను దుమ్ము కమ్మేస్తోంది.రాజధాని నిర్మాణం నేపథ్యంలో గుంటూరు - తుళ్లూరు మధ్య భారీ వాహనాల రాకపోకలు నిత్యం సాగుతున్నాయి.దీంతో రోడ్డు చాలా చోట్ల పాడైంది.ప్రధానంగా పెదపరిమి - తుళ్లూరు మధ్య భారీ వాహనాల కారణంగా రోడ్డు ఛిద్రమైంది.దీంతో అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టారు.గుంతల్లోకి డస్ట్ తోలించారు.దీనికి తోడు వాహనాల నుంచి రోడ్డుపై పడిన మట్టి ఎండి దుమ్ముగా మారి రోడ్డుకు ఇరుపక్కలా ఉన్న పత్తి చేలపై పడుతోంది.దీంతో పచ్చగా ఉండాల్సిన పత్తి చెట్లు దుమ్ము కొట్టుకొని కనిపిస్తున్నాయి.అకాల వర్షాలతో పత్తి దిగుబడి తగ్గిందని,అది చాలదన్నట్లు దుమ్ము,ధూళితో మరింత ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.ముందుగా అర కిలోమీటరు మేర రోడ్డును త్వరితగతిన నిర్మిస్తే సమస్య తీరుతుందని, అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మత్తుపదార్ధ రహిత సమాజానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - తెనాలి : సమాజాన్ని పట్టే పీడిస్తున్న మత్తు పదార్థాల ను అరికట్టడంలో అందరూ భాగస్వాములు కావాలని డి.ఎస్.పి. బి జనార్ధన రావు అన్నారు. స్థానిక బోస్ రోడ్డు లోని నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో శనివారం 'సంకల్పం' పేరున పట్టణ వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తుపదార్థాల నియంత్రణ అవగాహన సదస్సులో వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత మత్తు పదార్థాల ప్రభావం, దానికి బానిసలు అయిన వారి జీవిత శైలి ప్రొజెక్టర్ సాయంతో వన్ టౌన్ సిఐ మల్లికార్జున రావు ప్రదర్శించారు. సదస్సులో డిఎస్పి మాట్లాడుతూ యువ తను పెడదారి పట్టించే మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. గంజాయి విక్రయాలను అరికట్టేందు కు పోలీసులు అన్ని విధాల కృషి చేస్తున్నారని, దానికి ప్రజల సహ కారం అవసరమని చెప్పారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు, టు టౌన్ సిఐ రాముల నాయక్, త్రీ టౌన్ సిఐ ఎస్ సాంబశివరావు, రూరల్ సీఐ నయాబ్ రసూల్, కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శర్మ నెహ్రూ నీకేతన్ కళాశాల ప్రిన్సి పల్ శేషగిరిరావు, ఎస్.ఐ ఎల్ రామకృష్ణ,

ప్రభుత్వ పాఠశాలల మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నట్లు గుంటూరు కమ్మజన సేవా సమితి అధ్యక్షులు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి తెలిపారు. గుంటూర బృందావన్ గార్డెన్స్ లోని కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలు, ప్రభుత్వ ఏయి డెడ్ పాఠశాలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.7,000 చొప్పున స్కాలర్ షిప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓసి విద్యార్థులలో 85శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే అర్హులన్నారు. అలాగే తల్లి లేక తండ్రి లేని వారు,వికలాంగులు , ఎస్.సి., ఎస్.టి.,బీసీ విద్యార్థులు 80 శాతం మార్కులు పొందితే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాలు తమ సమితి కార్యాలయం నుంచి పొందవచ్చని లేదా కమ్మజన సేవా సమితి డాట్ కాం వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.7000 చొప్పున చెక్కు రూపంలో అందిస్తామన్నారు. ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తులను గుంటూరులోని సమాజం సేవా సమితి కార్యాలయానికి పంపాలన్నారు. ప్రస్తుతం మొదటి సంవత్సరం, పాలిటెక్నిక్, ఐటిఐ చదువుతున్న వారు మాత్రమే అర్హులన్నారు.తమ జన సేవా సమితి వసతి గహంలో ఉంటున్న విద్యార్థినిలకు విద్యా రుణాలు ఇప్పిస్తున్నట్టు తెలిపారు. అసలు గ్రహంలోని విద్యార్థినిలకు స్పోకెన్ ఇంగ్లీష్ ,కంప్యూటర్ పైదాను ,బేసిక్ కంప్యూటర్స్, సిబి క్లాసులు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో సమితి నాయకులు వంకాయలపాటి బలరామయ్య, కన్నెగంటి బుచ్చయ్య చౌదరితదితరులు పాల్గొన్నారు.


సైన్స్ ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులు

టిజెపిఎస్ కాలేజీలో సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులలో నూతన ఆలోచనలు రావాలని, విద్యార్థి దశ నుండే నూతన ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్.సలీం భాషా అన్నారు. స్థానిక టిజెపిఎస్ కాలేజి సైన్స్ విభాగం ఆద్వర్యంలో శనివారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటర్, డిగ్రీ, పి జి విద్యార్థులు సరికొత్త ప్రయోగాలతో నూతన ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వరశాస్త్రి, సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ ఎస్‌పి రామచంద్రరావు, కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కెవి బ్రహ్మం, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎయిమ్స్ ఐటి అకాడమీ, గుంటూరు వారి తోటలో ఎమ్ఎస్‌యంఈ సి.ఐ.టి.డి వారి ఆధ్వర్యంలో ర్యాంప్ ఈ.ఎస్.డి.పి 20 రోజుల వర్క్‌షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 60 మందికి శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణలో ఎంట్రప్రెన్యూర్‌షిప్, వెబ్ డెవలప్‌మెంట్ అడ్వాన్డ్ పైతాన్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా యువతకు కావాల్సిన టెక్నికల్ స్కిల్స్ వర్క్‌షాప్స్ కూడా నిర్వహించడం జరుగుతుందని, అలాగే వారికి ప్రాక్టికల్స్ కూడా ఉంటాయని స్కిల్‌హబ్ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వము ఇటువంటి వర్క్‌షాప్‌లను యువతకు వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి నిర్వహిం స్తుందని, యువత ఇటువంటి కార్యక్రమాలను వినియోగించు కొని ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని ఎం.ఎస్.ఎం.ఈ సిఐటిడి డైరెక్టర్ విజయ కృష్ణకాంత్ అన్నారు. వర్క్‌షాప్ అనం తరం వారికి ఉపాధి అవకాశాలు కూడా సెంటర్ ద్వారా కల్పిం చడం జరుగుతుందని జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ సిఐటిడి డైరెక్టర్ వెంకటకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సిఐటిడి కన్సల్టెంట్ సయ్యద్ హంజల్ హుస్సేన్, స్కిల్‌హబ్ నిర్వాహకులు ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయిన్లపై ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ప్రధాన రోడ్లవెంబడి, డ్రైన్లపై ఉన్న ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శనివారం రైలుపేట, రత్నగిరినగర్, సంగడిగుంట తదితర ప్రాంతాల్లో పర్యటించి రోడ్ ఆక్రమణలను, పారిశుధ్య, అభివద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల వలన ప్రజల రాకపోకలు తీవ్ర ఆటంకం ఏర్పడుతుం దన్నారు. ఇప్పటికే పలుమార్లు ఆక్రమణదారులకు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలియచేశామని, అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆక్రమణలను పట్టణ ప్రణాళిక కార్యదర్శులు ఎప్పటికప్పుడు తొలగించాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్ల మీద బిర్యానీలు వండుతూ రోడ్ డ్యామేజి కారణంగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించి, షాప్ లను సీజ్ చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటన ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


రైల్వే స్టేషన్ రోడ్డులో పర్యటించిన కమిషనర్



ప్రసాద్‌ను సన్మానించిన జనసేన నాయకులు

ఏపిపి ప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జనసేన పార్టీ నరసరావుపేట పట్టణ అధ్యక్షులు జివిఎస్. ప్రసాద్ పల్నాడు జిల్లా 13వ అదనపు స్పెషల్ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు ఏపిపి ప్రసాద్‌ను శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జన సేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద బాబు, మండల పార్టీ అధ్యక్షులు కిష్టంశెట్టి గోవిందరావు, జిల్లా హాస్పిటల్ డెవలప్మెంట్ బోర్డ్ సభ్యులు మిరియాల సుబ్బమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్, రాధారంగా మిత్ర మండలి అధ్యక్షులు పోతంశెట్టి రాము, జనసేన నాయకులు కృష్ణంశెట్టి సిద్దయ్య, బీమా సాంబయ్య, ముత్యాల పుల్లారావు, బెల్లంకొండ సురేష్, జనసేన వీరమహిళలు, జక్కా నిర్మల, జడ శ్రావణి పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

రమణారావు మృతి పట్ల సంతాపం

ప్రజాశక్తి- చిలకలూరిపేట

కార్మికుల సంక్షమం పట్ల చిత్తశుద్ధితో ప్రయత్నించే వ్యక్తి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణారావు అని సీపీఎం పట్టణ కార్యదర్శి పెరుబోయిన వెంకటేశ్వర్ల శనివారం అన్నారు. ఈనెల 18వ తేదీ మృతి చెందిన రమణారావు భౌతిక కాయాన్ని శనివారం సందర్శించి నివాళులు అర్పించారు. సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మహిళా డైరీ అసోసియేషన్ ప్రారంభోత్సవం, రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని స్థానిక మండల పరిధిలోని రామ చంద్రాపురం గ్రామంలో నిర్వహించామని మండల పశువైద్యాధికారి దీప్తి ఒక ప్రక టనలో తెలిపారు. కార్యక్రమం డాక్టర్ పి రామారావు, డిడి, నరసరావుపేట చెన్ను పాటి శంకర్రావు సర్పంచ్ అధ్యక్షతన జరిగిందని పేర్కొన్నారు. మహిళా సాధికారత సాధించటానికి మహిళా డైరీ సంఘాలు ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారన్నారు. డాక్టర్ రాధాకృష్ణయ్య, డాక్టర్ నాగేశ్వరావు అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్‌రావు, కబిరెడ్డి 88గేదెలకు వైద్యంఅందించారని తెలిపారు. కార్యక్రమంలో పసి వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషి యన్, గోపాల్ మిత్రలు పాల్గొన్నారు.

జాతి పితకు క్షమాపణ చెప్పండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇతర దేశాల్లోని ప్రజలు, పాలకులు, నాయకులు సైతం జాతిపితను, జాతీయ భాషను, జాతీయ గీతాన్ని గౌరవించి అభిమానిస్తే మన దేశ పాలకులు కొంతమంది నాయకులు వారిని అనుసరించే ప్రజలు మహాత్మా గాంధీజీ పట్ల అవ మానకరంగా వ్యవహరించడం బాధాకరమని చిలకలూరి పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమ న్వయకర్త ఎం. రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కేంద్ర పాల కులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించడంతో పాటు జాతి పితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గాంధీ పేరు వినపడితే ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీయే గుర్తు కొస్తున్నారని అందుకే ఆ పథకానికి జాతిపిత మహాత్మా గాంధీజీ పేరును తొలగించి అవమానించారని అన్నారు.

వ్యక్తిగత శుభ్రతలో బద్ధకం వద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వసతి గృహ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత విష యంలో బద్ధకాన్ని విడనాడాలని రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కార్యదర్శి ఎం.ఎం నాయక్ కోరారు. నరసరావు పేట మండలంలోని పెద్ద తురకపాలెం గిరిజన సంక్షేమ వసతి గృహంలో నిర్వహించిన ముస్తాబు ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి, కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశంలో నాయక్ మాట్లాడుతూ విద్యార్థు లకు చదువు ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిశుభ్రతా అంతే ముఖ్యమన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభా కర్ రెడ్డి ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయి కార్య క్రమంగా నిర్వహిస్తోందన్నారు పరిశుభ్రంగా ఉంటే ఆరో గ్యంగా ఉంటామని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు మీద శ్రద్ధ పెట్టగలమని గిరిజన సంక్షేమ వసతి గృహాల సొసైటీ కార్యదర్శి గౌతమి అన్నారు. కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ వసతి గృహంలో నేర్చుకున్న మంచి అలవాట్లు జీవితాంతం కొనసాగాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ, పర్యవేక్షించేందుకు 5 మంది లీడర్లను ఎంపిక చేయడం జరిగిందని, భవిష్యత్తులో లీడర్ల అవసరం లేని విధంగా విద్యార్థినులు పరిశుభ్రతను అల వాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థినులతో వ్యక్తి గత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించి, అద్దాలను బహుకరించారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ శ్రీనివాసరెడ్డి

సొంత ఆదాయంపై దృష్టి సారించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గ్రామ పంచాయతీలు సొంత ఆదాయ వనరులు పెంచుకోవటంపై పంచాయతీ కార్యదర్శులు అవగాహన కలిగి ఉండాలని సత్తెనపల్లి ఎంపిడిఓ బండి శ్రీని వాసరెడ్డి అన్నారు. సత్తెనపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్‌లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పంచాయతీలకు అధిక రాబడి కలిగి ఉన్నపుడే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా అభివృద్ధి పథంలో పయనించ వచ్చని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక వ్యూహా ల ద్వారా పంచాయతీల ఆదాయ పెంపుపై దృష్టి సారిం చాలని ఆయన కోరారు. డిప్యూటీ ఎంపిడిఓ సుధారాణి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లను వేగ వంతం చేయాలని కోరారు. జీఎస్‌డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపిడిఓ కిషోర్‌బాబు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమానికి ఎంఓటీలుగా పంచాయతీ కార్యదర్శులు షేక్ అజీజుర్ రెహమాన్, కె.అంజిరెడ్డి, వీ.శ్యామ్ చైతన్య, వీఆర్‌ఓ నాగార్జున, సర్వేయర్ ఎల్. నాగేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ శివ శంకర్ వ్యవహరించారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

ప్రజాశక్తి-ఈపూరు

సమస్యలు పరిష్కారమే దిశగా ఉపాధ్యాయ సంఘాలు పని చేయాలని రాష్ట్ర ఆడిట్ కమిటీమెంబర్ పి. ప్రేమ్ కుమార్ అన్నారు. యుటిఎఫ్ వినుకొండ ప్రాంతీయ శాఖ కార్యాలయంలో శుక్రవారం యుటిఎఫ్ ఈపూరు మండల శాఖ కౌన్సిల్ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా ఎ పూర్ణ చంద్రరావు, అధ్యక్షులుగా ఎం.నాగేశ్వరావు నాయక్, ప్రధాన కార్యదర్శిగా పి.జ్యోతిష్, సహాఅధ్యక్షులుగా ఆర్.రాజ్ కుమార్, మహిళ సహాధ్యక్షురాలు కె పద్మావతి, ట్రెజరర్ ఎం.డేవిడ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను పి.ప్రేమ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ లింగయ్య పర్యవేక్షించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి రవి, అజయ్, జిలానీ, వీరాంజనేయులు పాల్గొన్నారు.

స్వచ్ఛంధ్ర ర్యాలీ

ప్రజాశక్తి - గురజాల

మూడో శనివారంలో భాగంగా ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శివ న్నారాయణ ఆధ్వర్యంలో డ్వాక్రా ఆర్పీలు, సభ్యులు ర్యాలీని కమిషనరు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు నిర్వహించారు.ప్లాస్టిక్ నిషేధిం చాలని ప్రజలందరికీ అవగాహన కల్పించారు.

ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 500 జనాభా గల గిరి జన తండాలను, ప్రత్యేక పంచాయితీలుగా గుర్తించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీనునాయక్ అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాల యంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గిరిజన తండాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. ప్రధాన గ్రామాలకు శివారుగా ఉన్న తండా లు దూరంగా అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల విద్యకు, వైద్యానికి రవాణాకు రోడ్డు, తాగునీటి వసతి లేక అభివృద్ధికి ఆమడ దూరం లో ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోని శివారు తండా లను పాలకులు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై తగు న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

పునరుత్పాదక శక్తిపై అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం "పునరుత్పాదక శక్తి, పర్యావరణహిత వ్యాపారాలు అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పార్క్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ చేరుకుని అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ డి.వేణుబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ రాఘవేంద్ర, ఎన్విరాన్మెంట్ అసిస్టెంట్ ఇంజ నీర్ పి.గౌతమీ మాట్లాడుతూ పర్యావరణంను ఎలా రక్షించు కోవాలి, స్థిరమైన లక్ష్యాలతో వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు తోడ్పడడం వంటి అంశాల గురించి, స్వచ్ఛత ప్లాస్టిక్ సంచుల వాడకం వలన కలిగే హాని గురించి, పర్యావరణ కాలుష్యం గురించి, పునరు త్పాదక శక్తి వల్లఏ విధంగా లబ్ధి పొందవచ్చునో వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

పంచాయతీ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ

ప్రజాశక్తి - నకరికల్లు

గ్రామపంచాయతీలు సొంత వనరులను పెంపొందించు కొనుట, స్వామిత్వ కార్యక్రమంపై స్థానిక మండల పరి షత్ కార్యా లయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా సత్తెనపల్లి డివిజ నల్ డెవలప్మెంట్ అధికారి రాజగోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లా డుతూ గ్రామ పంచాయతీలు ఆదాయం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. శిక్షణను కొమ్మవరపు అప్పారావు, అబ్బి రెడ్డి సింగతల లక్ష్మి, నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ సర్వే యర్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రజారోగ్యానికి పర్యావరణానికి ముప్పు గా మారిన ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్‌కు స్వస్తి పలికాలని సత్రశాలలోని విద్యుత్ ప్రాజెక్టు ఎస్‌ఈ కె.వెంకటరమణ కోరారు. శనివారం ప్రాజెక్టు ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో ఉద్యోగుల నుద్దేశించి మాట్లాడుతూ మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వున్న వాటిని సంరక్షించాలని నొక్కి చెప్పారు. చీపుర్లు చేతపట్టి ప్రాజెక్టు ఆవరణంతా శుభ్రం చేశారు. కార్యక్రమంలో జీఎం శ్రీనివాస్, ఈఈలు నాగరాజు, సుబ్రహ్మ ణ్యం, ఏడీఈలు జయశంకర్, మహ్మద్, మల్లేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VI TH ADDL. JUNIOR CIVIL JUDGE COURT GUNTUR O.S 1203/2022

Between:-
Union Bank Of India (Formerly Andhra Bank), Auto Nagar Branch,Rep. By its Branch manager .... Plaintiff

And

1) M/s. Joli Kids Basket Rep. By its Prop. Maddi rajesh, S/o. Maddi Satyanarayana, R/o. Flat No. 502,2/2, Opposite N.T.R Statue, Krishna Nagar, Guntur.
2) Maddi satayanarayana,S/o. Venkata Subbaiah, R/o. FlatNo. 502,2/2, , Opposite N.T.R Statue, Krishna Nagar, Guntur.

ఈ పత్రిక ప్రకటన మూలంగా తెలియపరుచునది. సదరు పైన ఉదాహరించిన ప్రతి వాదికి ఎన్ని పరియాయములు సదరు పైన ఉదాహరించిన చిరునామా కు దావా సమనులు శ్రీ కోర్టు వారు ద్వార పంపించనను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వార పంపించనను అమలుకాకా పోవడము మూలంగా శ్రీ కోర్టు వారు substituted service క్రింద ఉత్తరువు మంజూరు చేసి వున్నారు గాన ఈ పత్రిక ప్రకటన ఇవ్వడం అయినది. సదరు ప్రతి వాది ఈ ప్రకటన చూసి శ్రీ కోర్టు వారి ఎదుట ది. 20-01-2026 తేదిన ఉదయం 10:30 గంటలకు హాజరు కావలిసినది గా ఈ ప్రకటన మూలముగా తెలియపరచడం అయినది.

From:-
VI th ADDL JUNIOR CIVIL JUDGE COURT, GUNTUR

IN THE COURT OF THE IV TH ADDL. JUNIOR CIVIL JUDGE COURT GUNTUR O.S 670/2022

Between:-
Punjab national Bank (Formerly United Bank Of India) Patanam Bazar Branch, Guntur Rep. By its Branch Manager ....Plaintiff

And

1) Kudari Nithin Kumar, S/o. Kishore, R/o. 85-1-77 Lakshmi narayana puram, Masid Opp. Road Guntur
2) Kudari Bhavan Kumar, S/o. Kishore, R/o. 25-16-162 Old Medical club Lakshmi narayanaPuram, Guntur city. .. Defendant

ఈ పత్రిక ప్రకటన మూలంగా తెలియపరుచునది. సదరు పైన ఉదాహరించిన ప్రతి వాదికి ఎన్ని పరియాయములు సదరు పైన ఉదాహరించిన చిరునామా కు దావా సమనులు శ్రీ కోర్టు వారు ద్వార పంపించనను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వార పంపించనను అమలుకాకా పోవడము మూలంగా శ్రీ కోర్టు వారు substituted service క్రింద ఉత్తరువు మంజూరు చేసి వున్నారు గాన ఈ పత్రిక ప్రకటన ఇవ్వడం అయినది. సదరు ప్రతి వాది ఈ ప్రకటన చూసి శ్రీ కోర్టు వారి ఎదుట ది. 21-01-2026 తేదిన ఉదయం 10:30 గంటలకు హాజరు కావలిసినది గా ఈ ప్రకటన మూలముగా తెలియపరచడం అయినది.

From:-
IV th ADDL JUNIOR CIVIL JUDGE COURT, GUNTUR

మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారు కోర్టులో
ఒ.యస్.నెం. 43/2023

బిట్వీన్ :-
1.ఆరికట్ల వెంకటమ్మ
2.ఆరికట్ల కోటేశ్వరరావు ...వాదులు

మరియు

1. మంచినేని రాజా
2. మర్రిపూడి కనక దుర్గాదేవి ...ప్రతివాదులు
టు

2వ ప్రతివాది :- మర్రిపూడి కనకదుర్గాదేవి భర్త బొమ్మినేని వరఫ్ మర్రిపూడి వీరయ్య, హిందు, వయస్సు 89 సం॥లు, జీవనం గృహిణి, నివాసం, డోర్ నెం. 54-14/6-2, జి.యఫ్.1 రోడ్డు నెం.12, భరతీనగర్, వి.జె.పాలిటెక్నిక్ కాలేజి, విజయవాడ సిటి, యన్.టి.ఆర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

ఇందుమూలముగా నీకు తెలియజేయున్నది ఏమనగా ఈ దావాలోని వాదులు దావా లిస్టు దాఖల డాక్యుమెంట్స్ బట్టి షెడ్యూలు ఆస్తి పై సర్వ హక్కులు మరియు స్వాధీనమునకు భగ్నము కలగకుండా మరియు సదరు ఐటమ్ నెం. 2 షెడ్యూల దాఖల ఆస్తి జనరల్ పవర్ అటరీనిన్ని రద్దు పరచమనిన్ని, అలాగే పర్మినెంట్ ఇంజక్షన్ కోరుతూ 2వ ప్రతివాద అయిన నీ పై దావాను దాఖలు చేసినారు. అందున నీవు అనేక పర్యాయములు కోర్టు ద్వారా దావా సమను జారీ చేసిన్నూ, మరియు రిజిష్టరు పోస్టు ద్వారా దావా సమను పంపినన్నూ నీవు దురుద్దేశ్యముతో తీసుకొననందున పై కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా సమనులు జారీ అగుటకు గాను ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ది. 26-12-2025వ తేదీన వాయిదా అయి వున్నది. కనుక నీవు అక్షేపణలు ఉన్న నీవు స్వయంగాను, మీ వకీలు ద్వారా గాని ది. 26-12-2025వ తేదీన ఉదయం 10.30 ని॥ లకు పై కోర్టు వారు ఎదుట హజరై అక్షేపణులు తెలుపుకొన వలసినది లేనియెడల నీ పై పరోక్షమున పై దావా తీర్మానము చేయబడునన్ని నీకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నోటు :- శ్రీ కోర్టు వారు ఉత్తర్వులతో
వాయిదా ది. 26-12-2025

జూపూడి రంగరాజు,
వాది తరపు న్యాయవాది,
రైల్పేట, గుంటూరు సీటి, గుంటూరు జిల్లా.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి.నెం.02/2025

బిట్వీన్:
సాయి జ్యోతి మెటల్స్ తరపున ఏకైక యజమాని గొలుసు అంజనా దేవి వగైరా .... పిటీషనర్లు

మరియు

తాడికొండ కిషోర్ వగైరాలు .... రెస్పాండెంట్లు
టు,

8వ రెస్పాండెంటు: మన్యం మల్లికార్జున రావు తండ్రి.శేషగిరి, నివాసం: డోర్ నెం.13-39/2, పినపాడు, తెనాలి, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఐ.పి.లో 8వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.22-12-2025 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ॥గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది :22-12-2025

పరిశా రవీంద్ర బాబు, ఎమ్.వెంకటేశ్వ రావు
పిటీషనర్లు తరపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.
సెల్ నెం: 9848356442

నేడు బీసీల ఐక్యతా ప్రదర్శన

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి-మంగళగిరి-దుగ్గిరాల మండలాల కార్యవర్గాల ఎంపిక- పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం సాయంత్రం మంగళగిరిలో జరుగుతుందని రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళగిరిలో బీసీల ఐక్యత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. నియోజకవర్గంలో సంఘ నిర్మాణ పటిష్టత - బీసీల సమస్యల పరిష్కారాలపై సదస్సు టిప్పర్ల బజార్లోని కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



అరుణకుమారిని కలిసిన రేఖా సుధాకర్‌గౌడ్

గీత కార్మికులకు గుర్తింపు కార్డులివ్వండి

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరులోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో రాష్ట్ర తెలుగునాడు గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు రేఖా సుధాకర్ గౌడ్ శనివారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.అరుణ కుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేఖా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల గుర్తింపు కార్డుల సమస్యను పరిష్కరించి, త్వరలో కార్డులు అందజేయాలని కోరారు. కార్మికుడు గుర్తింపు కార్డు పొందడం వలన చెట్టు ఎక్కడానికి, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పింఛను పొందటానికి అర్హత సాధించడంతోపాటు ప్రభుత్వం నుంచి గీత కార్మికులకు లభించే పథకాలు కూడా పొందటానికి అవకాశం ఉంటుందని గౌడ్ అన్నారు.

యంగ్ సైంటిస్ట్ కార్యక్రమంపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి

హరిత ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే శనివారం సీతానగరంలోని శ్రీ రామకృష్ణ మిషన్ హైస్కూల్ లో యంగ్ సైంటిస్ట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి 20మంది విద్యార్థులను 10మంది ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారు. విద్యార్థులకు రోబోటెక్స్ హాండ్స్ అనేదానిపై శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ సీఈవో చైతన్య, తాడేపల్లి ఎంఈఓ డి.నాగేశ్వరరావు, సీతానగరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుధాకర్, డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి, ఉపాధ్యాయులు పివిఆర్ దుర్గాప్రసాద్, ఎస్ కేసలీం బాషా భావన, విద్యపాల్గొన్నారు.



శిక్షణలో సచివాలయ సిబ్బంది

సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామ పంచాయితీ సొంత ఆదాయ వనరుల పెంపుకు సాంకేతిక వ్యూహాలపై ఒకరోజు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం ఎంపిడిఓ కార్యాలయం చేబ్రోలులో నిర్వహించారు. శిక్షణను రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025-26 పంచా యతీ అభి వృద్ధి ప్రణాళిక తయారీ కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామసర్వేలు, గ్రామ రెవెన్యూ అధికారులకు, ఇంజనీరింగ్ అసి స్టెంట్లకు శిక్షణ ఇచ్చామని ఎంపిడీఓ ఊహారాణి చెప్పా రు. ఎంపీ డీవో మాట్లాడుతూ స్థానిక ఆదాయ వన రులు పెంపు, సాంకేతికతో వినియోగంలోకి తీసుకు తెచ్చేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు.

మహాసభ పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

విశాఖపట్నం వేదికగా ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఉండవల్లి సెంటర్లో మహాసభల ప్రచారాన్ని కొనసాగిస్తూ పోస్టరును ఆవిష్కరించారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో ఐదు రోజులపాటు జరగనున్నాయని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడమే కాకుండా పేద ప్రజలకు బాసటగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అటకెక్కించేందుకు పార్లమెంట్లో బిల్లు పెట్టడం దుర్మార్గపూరితం అని విమర్శించారు. కార్మిక వర్గం బ్రిటిష్ పాలన నుండిపోరాడి ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చారని కార్మికులను కట్టుబానిసలుగా చేస్తున్నారని ధ్వజమెత్తరు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం దాసోహం అంటున్నదని బిజెపి తీరును ఎద్దేవా చేశారు. రైతాంగానికి మూడేళ్ల క్రితం కనీస మద్దతు ధర గ్యారెంటీ చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు తీసుకొస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి, రైతాంగాన్ని నట్టేట ముంచింది అని మండిపడ్డారు. మహిళలు



పోస్టరు ఆవిష్కరిస్తున్న నాయకులు

మైనార్టీలు, దళితులు, ఆదివాసీల పైన పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్న వాటిని నివారించిప్రజలకు రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిపూసగా ఉన్న విశాఖ ఉక్కును ప్రవేటు వ్యక్తులకు ధారాధత్వం చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని తెలుగుదేశం కూట మీ ప్రభుత్వం పి -4 పేరుతో సర్వం ప్రైవేటీకరణ జపం చేస్తూ,రాష్ట్రాన్ని అంబానీలకు అడ్డాగా మార్చే ప్రయత్నం చేయటాన్ని వెంటనే మానుకోవాలని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం రవి, ప్రజా సంఘాల నాయకులు టి.భక్తి రెడ్డి, వల్లభాపురం వెంకటేశ్వరరావు, సైకం వెంకటనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ నారాయణ, వై సుందరావు, మేరీ, శ్రావణి,స్వరూప, బాబురావు, ఈశ్వరమ్మ,నాగ లక్ష్మి పాల్గొన్నారు.

బాలోత్సవాల పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదనందిపాడు

తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే పెదనందిపాడు బాలోత్సవాలు 2025 లో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయా లని, బాలోత్సవాల కమిటీ కన్వీనర్ మక్కెన జవహర్ రాణి కోరారు. శనివారం పెదనంది పాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన బాలోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. బాలోత్సవాలలో చిత్రలేఖనం, తెలుగు పద్యాలు, వ్యాసరచన, డిబేట్, స్పెల్ బి, అందమైన చేతి రాత, జనరల్ క్విజ్, సోలో సాంగ్స్ ,గ్రూప్ సాంగ్స్, కోలాటం, మట్టితో బొమ్మలు, ఫ్యాన్సీ డ్రెస్, ఏకపాత్రాభినయం, వేస్ట్‌మెటీరియల్ తో విలువైన వస్తువులు తయారు చేయటం లాంటి అంశాలు ఉంటాయని తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు సంఖ్యను 25వ తేదీ లోపు కమిటీ వారికి ఫోన్ ద్వారా తెలియజేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. 30 వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుండి ఎంట్రీ ఫారాలు స్వీకరిస్తారనీ, 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అదేరోజు పోటీలలోని విజేతలకు, సాయంత్రం నాలుగు గంటలకు బహుమతి ప్రదా నం జరుగుతుందని, పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. బాలోత్సవాలు మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ లక్ష్మణరావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు నేతృత్వంలో జరుగుతాయని తెలిపారు. మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ లావు రత్తయ్య, కాళహస్తి సత్యనారాయణ, స్థానిక ప్రము ఖులు అరవపల్లి కృష్ణమూర్తి, ముద్దన రాఘవయ్య, కొల్లా సాంబ శివరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘ వయ్య, స్థానిక ప్రముఖులు పాల్గొంటారని ఆమె తెలిపారు. కార్యక్రమం లో బాలోత్సవాల కోకన్వీనర్ దొప్పలపూడి రమేష్‌బాబు, కార్యదర్శి జంపని రామారావు, కె.లక్ష్మి పాల్గొన్నారు.

బడిలో చిన్నారుల ముస్తాబు

ప్రజాశక్తి - కొల్లిపర

పాఠశాలల్లో విద్యార్థుల పరిశుభ్రతపై ప్రభుత్వం ప్రాధాన్య తనిస్తోందని మండల విద్యాశాఖ అధికారిని ఝాన్సీ లతా అన్నారు. శనివారంమండల పరిధిలోని పెడపర్రు పాఠశాలలో నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అపరిశుభ్రతే వ్యాధులకు కారణమని విద్యార్థులు పరిశుభ్రత అలవర్చుకోవాలని ఆమె తెలిపారు. ముస్తాబుకు అవసరమైన ఉపకరణాలను ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉంచాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సాయిబాబా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నిర్మలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో నిర్మల ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఫాదర్ చిన్నప్ప రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులను నొప్పించకుండా బుద్ధిగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు బాలయేసు జీవితం ద్వారా ప్రేమ, క్షమ కలిగి జీవించాలని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ జాన్పాల్ మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవుని దృష్టిలో ధన్యులని, ప్రేమ, కరుణ సేవాగుణం కలిగి ఉండాలని చెప్పారు. క్రిస్మస్ ఆనందం, ఐక్యత, ఆశతో మీ అందరి జీవితాలను నింపాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సపోర్టింగ్ స్టాఫ్ అందరికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని సిఐటియు కార్యాలయంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్.రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెల మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ మందులు ఇస్తున్నామని అన్నారు. ప్రజలు తప్పనిసరిగా పారిశుద్ధ్యం పాటించాలన్నారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల వయసు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బి.రాజలక్ష్మి, ఆశా వర్కర్స్ బి.ఝాన్సీ, ఎల్.మరత్నకుమారి, కె.కనకం, కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి, నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంత్రి నారా లోకేష్‌తో చర్చించారు. శనివారం ఉండవల్లిలోని మంత్రి నివాసంలో ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నరసరావుపేట మండలం కాకాని గ్రామంలోని జె.ఎన్.టి.యు కళాశాల, కళాశాల వసతి గహ నిర్మాణం, అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కావల్సిన నిధుల విషయం ఎమ్మెల్యే ప్రస్తావించగా మంత్రి సానుకూలముగా స్పందించారని, జిల్లాలో అధికారుల పని తీరు గురించి మంత్రి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

విద్యార్థినులకు అండగా శక్తి టీం

ప్రజాశక్తి - కొల్లిపర

ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కొల్లిపర ఎస్సై ఎన్ సి ప్రసాద్ అన్నారు శనివారం మండల పరిధిలోని తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శక్తి టీం పెట్రోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు రక్షణగా శక్తి టీం పని చేస్తుందనీ ఎవరైనా ఆకతాయిలు ఇబ్బంది పెడితే శక్తి టీంకు సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ విధానాలు పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఖరీఫ్ మాసం ముగింపు సందర్భంగా వరి కోత పనులను వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనాజీర్ జీలని సమూన్ పరిశీలించారు. తెనాలి మండలం నందివెలుగు గ్రామంలోని తన్నీరు శివప్రసాద్ వ్యవసాయ సాగు విధానాలను పరిశీలించారు. సాగు ఖర్చు కొనుగోలు, మందులు పిచికారీలో డ్రోన్ వినియోగ అంశాలను చర్చించారు. జాయింట్ డైరెక్టర్ పద్మావతి, జిడిఎ గౌతమ్, తెనాలి ఎడిఎ ఆర్ విజయ్ బాబు, మండల వ్యవసాయ అధికారి కె సుధీర్ బాబు, ఎఈఓ మురళి, వి ఎ ఎ లావణ్య, రైతులు పాల్గున్నారు.



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

382 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 382వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కే స్టీవెన్, తుపాకుల నాగేశ్వర రావు, వై.సాంబశివరావు, ఆశీర్వాదం, యహోషువ ప్రారంభించారు. దీక్షల్లో రమణమ్మ, రిబ్కా, శారదా, ఉప్పు కాసమ్మ, వేముల లక్ష్మి కూర్చున్నారు. ఈ కార్యక్రమంలోశారమ్మ, రమాదేవి,అంకయ్య, ఇశ్రాయిల్, మాణిక్యారావు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న తాడిబోయిన రాధిక

జాతీయ పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

ఐదేళ్ల లోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై పురపాలక సంఘం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, అందరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధి బారిన పడకుండా చూడాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 61 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ ఏసుబాబు, డిపిఎమ్ఓ జంగం శ్యామ్, పట్టణ మలే రియా సబ్ యూనిట్ అధికారి ఎస్ ఉమాకాంత్, ఆరోగ్య సిబ్బంది ఏ.బాలచంద్రమౌళి, జి. రవికుమార్, డి విజయకుమారి, పల్స్ పోలియో రూట్ ఆఫీసర్స్, బూత్ కోఆర్డినేటర్లు, నగర దీపికలు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశాకార్యకర్తలు, మలేరియా, ఫైలేరియా యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్‌కు కార్తికేయ ఎంపిక

ప్రజాశక్తి-ఈపూరు



అంతర విశ్వవిద్యాలయ పురుషుల బ్యాడ్మింటన్ పోటీలకు ఎ.ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి ఎ.కార్తికేయ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ చలపతి ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో ఈనెల 18, 19వ తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో డాక్టర్ ఎల్బి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్ కళాశాలల పురుషుల బ్యా డ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం జట్టుకు ఎంపి కయ్యా డని తెలిపారు. ఎంపికైన జట్టు జనవరి 3 నుంచి 6వ తేదీ వరకు కేఎల్ యూనివర్సిటీ వడ్డేశ్వరంలో జరిగే అంతర విశ్వవిద్యాలయ బ్యాడ్మింటన్ పోటీల లో పాల్గొంటారన్నారు. విద్యార్థిని కళాశాల చైర్మన్ రామశేష గిరిరావు, డైరెక్టర్ శ్రావ్య, అధ్యాపకులు బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, ఎందాసు,ఎ.సాయిప్రసాద్ అభినందించారు.



కళాశాల సెక్రెటరీని అభినందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఘనంగా ఆర్‌విఆర్ అండ్ జెసి పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో శనివారం 1996-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆలుమ్ని మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులతో కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకుంటూ, కళాశాలలో పూర్వ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కళాశాలలో మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వృత్తి, వ్యాపార రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ తాము 25 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకోవటం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు. తమ సక్సెస్‌కు కళాశాల ట్యాగ్‌లైన్‌గా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఆలుమ్ని సెల్ కన్వీనర్ డాక్టర్ స్వర్ణశ్రీ తదితరులు పాల్గొన్నారు.


భాష్యం బ్లూమ్స్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ పీడియా ట్రిషన్ అండ్ నియోనటాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ అత్తోట మహేష్ చౌదరి అన్నారు. ఈనెల 22న గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 138వ జయంతిని పురస్కరించుకొని శనివారం భాష్యం బ్లూమ్స్ విబిసి క్యాంపస్‌లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను మహేష్‌చౌదరి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, జీవిత వాస్తవ అనువర్తనాలను ప్రతిబింబిస్తాయన్నారు. ఈ ఎక్స్‌పో ద్వారా విద్యార్థుల్లో ప్రయోగాత్మక అభ్యాసం, ధైర్యంగా తమ ఆలోచనలను వివరించే సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఎక్స్‌పోలో విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, ఇంజినీరింగ్, గణితం, ఆర్ట్స్ వంటి విభాగాలకు చెందిన ప్రాజెక్టులు రూపొందించారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జెడ్ఈఒ వరలక్ష్మి, సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపాల్ గిరిజారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షిస్తున్న డాక్టర్ మహేష్‌చౌదరి



ఘనంగా రెండవ రోజు బాష్యం ఒలంపస్

ప్రజాశక్తి-గుంటూరు

క్రీడలు కేవలం పతకాలు, ట్రోఫీల కోసం మాత్రమే కాదని, అవి విద్యార్థులలో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, ఓర్పు, ఆత్మ విశ్వాసం పెంపొందిస్తాయని జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక వికాస్ నగర్‌లోని వికాస్ గ్రౌండ్‌లో భాష్యం ఒలంపస్ పేరుతో మూడ్రోజులపాటు జరుగుతున్న కార్యక్రమంలో రెండో రోజైన శనివారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోనాలో క్రీడలు నేర్పిస్తాయని, గెలుపోటములు సహజమని, పాల్గొనటమే ముఖ్యం అన్నారు. జీవితంలో వ్యాయమాన్ని భాగం చేసుకోవాలన్నారు. డాక్టర్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో తరగతి గదులు మేధస్సును పెంచితే, ఆట స్థలాలు వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో నగరంలోని వివిధ భాష్యం క్యాంపస్‌ల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్ఈఒలు శివ, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిట్స్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరవల్లి రాజు సాల్మన్ క్రిస్మస్ సందేశం అందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కె.సుబ్బారావు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యార్థులు అందరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కె.శేఖర్, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు

యువత గ్రీన్‌స్కిల్స్‌పై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు.

యువత గ్రీన్‌స్కిల్స్‌పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్వర్ణఆంధ్ర , స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 'పర్యావరణంలో అవకాశాలు' అనే థీమ్‌తో వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం వివిధ సంస్థలు, విద్యాసంస్థలు ప్రదర్శనలు ఏర్పాటు చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల ఒక థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 'పర్యావరణంలో అవకాశాలు' థీమ్ తో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రదర్శనలో విద్యార్థులు మంచి ఆలోచనలతో వచ్చారని అభినందించారు. క్లిష్టమైన వాటిని సులభంగా పరిష్కరించే మార్గాలను చూపించారని అభినందించారు. ఇ-వేస్ట్ భవిష్యత్తులో పెద్ద సమస్యగా తయారు అవుతుందని, అటువంటి వాటిని రీసైక్లింగ్ చేయడం అత్యవసరమని చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పర్యావరణం జీవితంలో అతి ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ చేయాలని చెప్పారు.నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణంలో అవకాశాలపై ప్రభుత్వం, బ్యాంకులు, సాంకేతిక సంస్థలు ఇచ్చే సహకారం అందిపుచ్చుకొని విజయవంతం కావాలన్నారు. గుంటూరు నగరంలో ప్రతి ఇంటి నుండి ప్రారంభం కావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. చెత్త నుండి సంపద తయారీపై పెద్ద ఎత్తున దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, స్థానిక కార్పొరేటర్ సమత, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్రబాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలిస్తున్న కలెక్టర్

స్వచ్ఛ గుంటూరు సాధనలో విద్యార్థులు ముఖ్యభూమిక

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలలో స్వచ్ఛత, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటంలో విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం అభ్యుదయ మహిళా విద్యాసంస్థల డైరెక్టర్ బి.రోహిణి దేవి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీపురం మెయిన్ రోడ్డులోని మధర్ థెరిస్సా విగ్రహం దగ్గర దోమలపై దండయాత్ర పేరుతో జరిగిన మానవహారం, ఫ్లాష్ మాబ్‌లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం ఒక ప్రత్యేక థీమ్ తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపడుతుందని, గుంటూరులో కూడా వివిధ వార్డుల వారీగా నిర్వహిస్తున్నామన్నారు. దోమలపై దండయాత్ర పేరుతో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించటానికి ముందుకు వచ్చిన అభ్యుదయ కాలేజి యాజమాన్యాన్ని కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రాదా మాధవి, రోటరీక్లబ్ ఆదర్స్ ప్రెసిడెంట్ అనురాధ, పి.సత్యవాణి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



మానవ హారం, ఫ్లాష్‌మాబ్‌లో పాల్గొన్న విద్యార్థులు

మలినేనిలో ముగిసిన 36 గంటల హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో నిర్వహించిన 36 గంటల ఐఓటి విత్ లోరా అండ్ ఏజెంటిక్ ఎఐ హ్యాకథాన్ ముగిసింది. 115 మంది విద్యార్థులు 23 టీములుగా పాల్గొని రియల్‌టైం సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేశారు. జ్యూరీ సభ్యులు అలోక్ తివారీ, ఎం.రమేష్ స్వామినాథ్, పంకజ్ దివాన్, కార్తిక్ తాడికొండ విద్యార్థుల సృజనాత్మకత, జట్టుభావం, పరిశ్రమ ప్రమాణాలకు దగ్గరగా ఉన్న ప్రాజెక్టులను అభినందించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ 2017 నుండి ఐడియాల్యాబ్స్ సహకారంతో కళాశాలలో నెలకొన్న హ్యాకథాన్ సంస్కృతితో విద్యార్థులు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ డి.విజయసారధి పాల్గొని విద్యార్థులను అభినందించారు.



హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులతో కళాశాల చైర్మన్, తదితరులు

నేడు పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ - గుంటూరు, ఏపీ - ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తూర్పుగోదావరి జిల్లా శాఖ సం యుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 410 మంది పేదవిద్యార్థులకు రూ.14. 50 లక్షలు ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్‌చంద్ర తెలిపారు. ఇందులో 196 మంది విద్యార్థులకు రూ.6.5లక్షలు తులసి సీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా పేద విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. నిడదవోలులోని కాపు కళ్యాణ మండపంలో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమం ఉదయం 9గంటలకు ప్రారంభమౌతు ందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసిగ్రూప్ చైర్మన్ తులసి రామ చంద్ర ప్రభు హాజరయ్యి వితరణ చేస్తారన్నారు.

మాతృభాషలో డిజిటల్ కంటెంట్ విస్తరణ అవసరం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రాంతీయ, మాతభాషల్లో డిజిటల్ కంటెంట్ విస్తతంగా అందుబాటులోకి రావడం ద్వారా సమాచార ప్రాప్యత మరింత పెరుగుతుందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎస యూ) కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.సురేష్‌కుమార్ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో భారతీయ భాషాసమితి, భారత విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో 'పారడైమ్ షిఫ్ట్' అంశంపై రెండ్రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ఘనంగా ముగిసింది. ప్రొఫెసర్ ఎం. సురేష్‌కుమార్ మాట్లాడుతూ కత్రిమ మేధ ఆధారిత అనువాద మోడళ్లు భాషా అవరోధాలను తొలగించి భాషల మధ్య అనుసంధానాన్ని బలపరుస్తున్నాయని తెలిపారు. ఒక భాషలోని సమాచారాన్ని మరో భాషలో వేగంగా, ఖచ్చితంగా అందించడంలో ఏఐ అనువాద సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామీణ, అట్టడుగు వర్గాలకు జ్ఞానం, ప్రభుత్వ సేవలు చేరు వయ్యేలా ఏఐ అనువాద మోడళ్లు దోహదపడుతున్నాయని తెలిపారు. బహుభాషా దేశమైన ఇండియాలో భాషా సమానత్వాన్ని పెంపొందించడంలో ఈ సాంకేతికత కీలకమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. స్థానిక భాషల సంరక్షణ, ప్రోత్సాహంలో ఏఐ ఆధారిత భాషా మోడళ్లు ఉపయోగకరంగా మారుతున్నాయన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సీఎల్ఎల్ జయప్రద మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం-2020 భారతీయ భాషల ద్వారా విద్య, పరిశోధనలకు విస్తత అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, అనువాద సాధనాల ద్వారా భారతీయభాషల్లో జ్ఞానవ్యాప్తి వేగవంతమ వుతోందన్నారు. హైదరాబాద్‌లోని సీబీఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీ. సురేష్ బాబు మాట్లాడుతూ వేద గణిత సూత్రాలను ఆధునిక భాషా మోడళ్లతో అనుసంధా నించడం ద్వారా గణిత బోధన మరింత సులభంగా, వేగంగా మారుతోందని తెలిపారు. కార్యక్ర మంలో విజ్ఞాన్స్ వర్సిటీ అధికారులు, ఆయా విభాగాల డీన్లు తదితరులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన ప్రతినిధులు, అతిథులు



కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ లోకనాథం

వాహనదారులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - నరసరావుపేట

పట్టణంలో వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతూ ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తూ రూల్స్ పాటించని వాహనదారులకు శనివారం పట్టణ ట్రాఫిక్ సిఐ లోకనాథం కౌన్సిలింగ్ ఇచ్చారు. తమ వాహనాలను పార్కింగ్ స్థలాలలోనే నిలుపు కోవా లని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై వాహనాలను నిలపరాదన్నారు. అనేక రకాల పనులతో వచ్చి షాపులు ముందు వాహనాలను నిలిపి రెండు మూడు నిమిషాలు అంటూ షాపుల వారికి, ప్రజ లకు ఇబ్బందిని కలుగజేస్తున్నారని ఇకనుంచైనా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మీ వాహనాలను సూచించిన పార్కింగ్ స్థలాలలోనే నిలపాలని వాహనదారులకు తెలిపారు.

స్వామిత్వ అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సచివాలయాల కార్యదర్శులతో ఎంపీ డీవో స్వరూప రాణి ఆధ్వర్యంలో స్వామిత్వ అవగా హన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో జయబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామం కూడా స్వామిత్వ సర్వే చేసి, ప్రతి కుటుంబానికి ప్రాపర్టీ కార్డు గురించి అవగా హన కల్పించాలని సచివాలయ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సచివాల య కార్యదర్శులు బాబూలాల్ నాయక్, నరేంద్ర రెడ్డి ,మిగతా సచివాలయ కార్యదర్శులు గాదె శ్రీనివాస రావు, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం జారీ చేసిన స్టిక్కర్లు వినియోగించుకోండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అర్హులైన పాత్రికేయులందరికీ ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులు ఉన్న పాత్రికేయులు మాత్రమే వారి పేరుతో ఉన్న వాహనాలపై ప్రెస్ గుర్తింపు లోగోలు, స్టిక్కర్లు అంటించు కోవాలని పట్టణ ప్రముఖ న్యాయవాది నన్నెబొయిన శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారిచే గుర్తింపు కార్డు పొందిన అర్హులైన న్యాయవాదులు మాత్రమే వారి స్వంత వాహనాలపై న్యాయవాది లోగోతో కూడిన స్టిక్కర్లు వినియోగించు కోవాలన్నారు. గుర్తింపుకార్డు లేని పాత్రికేయులు, బార్ కౌన్సిల్ గుర్తింపు కార్డులేని న్యాయవాదులు పై తెలిపిన స్టిక్కరింగ్లు వినియోగిస్తే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

సమస్యలను పార్టీ కార్యాలయానికి తెలియజేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రజా సమస్యలు, సలహాలు, సూచనలు నేరుగా పార్టీ కార్యాలయాలకు తెలియజేయడం ద్వారా మాకు చేరువ కావచ్చు అని స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు తెలుగుదేశం పార్టీ నినాదంతో పని చేస్తుందన్నారు. పొన్నూరు నియోజకవర్గ కూటమి పార్టీల కుటుంబ సభ్యులు, ప్రజలకు, పార్టీ శ్రేణులకు, మరింత చేరువ కావాలని పట్టణ, మండల కేంద్రాల్లో దశాబ్దాలుగా నిర్వహిస్తున్న పార్టీ కార్యాలయాల సేవలను విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మీ సమస్యల పరిష్కారాలకు కృషి చేస్తూ, అభివృద్ధి పాలనలకు మీరిచ్చే సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు . దీనికి సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 080 4736 0789, కార్యాలయాల ఫోను నంబర్లు పెదకాకాని 91542 43604, చేబ్రోలు 91542 43605, పొన్నూరు రూరల్ 91542 43606 , పొన్నూరుటౌన్ 91542 43607, గుంటూరు 91542 43608 ప్రజలు సమస్యలను ఫోన్ చేసి చెప్పవచ్చని తెలిపారు.

దోపిడి దొంగలు హల్ చల్

ప్రజాశక్తి-ఈపూరు

ఆరేపల్లి ముప్పాళ్ళ-ఈపూరు రోడ్డులో దారిదోపిడి దొంగలు హల్‌చల్ చేస్తుండడంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ముప్పాళ్ళ గ్రామానికి చెందిన వ్యక్తి ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న నూతన ఆసుపత్రి భవనానికి వాచ్మెన్ విధులకు శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొంత దూరం వెళ్ళాక దారి మధ్యలో ముసుగులు ధరించిన దారి దోపిడి దొంగలు అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ వ్యక్తి వెంటనే వాహనాన్ని వెనకకు తిప్పుకొని సమీపంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్దకు చేరుకొని ప్రాణాలను కాపాడు కున్నాడు. అదే రోజు ఈపూరుకు చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై ముప్పాళ్ళ వెళ్లి రాత్రి 9.30 నిమిషాల సమయంలో తిరిగి వస్తుండగా దొంగలు అతనిని వెంబడించడంతో ప్రాణాలు అరచేత పట్టుకొని ఈపూరుకు చేరాడు. ఏడాదిగా ముప్పాళ్ళ-ఈపూరు రోడ్డులో దారి దోపిడీ దొంగలు దాడులకు తెగబడుతున్నారు. ముప్పాళ్ళ, గోపువారి పాలెం గ్రామలకు చెందిన ఇద్దరు వ్యక్తులపై దాడి చేసి మొబైల్ ఫోను, నగదును లాక్కొని ద్విచక్రవాహన తాళాన్ని అడవిలోకి విసిరినట్లు సమాచారం. నరసరావుపేటలో రెవిన్యూ విధులు ముగించుకొని తన స్వగ్రామం కూచినపల్లికి వెళుతున్న విఆర్‌ఓ ను దొంగలు వెంబడించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరస రావు పేటకు ఈపూరు పరిసర ప్రాంత ప్రజలు ఇదే రోడ్డులో ప్రయాణం చేస్తుంటారు. తరచూ జరుగుతున్న ఘటనలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దోపిడీ దొంగల ఆట కట్టించాలని కోరుతున్నారు.

సిఎస్ఆర్ నిధులు అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

డిజిటల్ రుణాల ద్వారా ఎంఎస్ఈ రంగానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి మద్దతు ఇస్తుందని ఎస్బిఐ రిటైల్ బిజినెస్ అండ్ ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అమర రామ్మోహన్ రావు తెలిపారు. స్థానిక బోసు రోడ్డులోని ఆధునీకరించిన ఎస్.ఎం. ఈ నూతన శాఖను శనివారం ఆయన ప్రారంభించారు. తొలుత బ్రాంచ్ చీఫ్ మేనేజర్ భరద్వాజ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసిన ఉన్నతాధికారులు పలు విభాగాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఎస్ఎంఈ డిజిటల్ బిజినెస్ లోన్స్ ద్వారా ఎంఎస్ఎంఈలకు ఆన్లైన్ ద్వారా రూ.5 కోట్ల వరకు రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రారంభమైన ప్రధానమంత్రి వీధి విక్రేతల ఆత్మ నిర్భర్ నిధి లాంచనప్రాయంగా మార్చడానికి వారికి మద్దతు కల్పించడానికి అనుషంగీక రహిత వర్కింగ్ క్యాపిటల్ రుణా లను రూ. 10 నుంచి ప్రారంభించి రూ. 50 వేల వరకు అంది స్తున్నట్లు తెలిపారు. కస్టమర్లకు, ఖాతాదారులకు డిజిటల్ సేవ లు ద్వారా బ్యాంక్ లావాదేవీలు సులభతరం చేస్తున్నా మన్నారు. అనంతరం తెనాలిలో ఆధునీకరించిన గాంధీ నగర్, ఐతానగర్ శాఖలను ప్రారంభించి, ఎస్బిఐ సి.ఎస్.ఆర్ నిధుల తో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి రూ 75 లక్షల విలువైన చెక్కును ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌభాగ్యవాణికి అందజేశారు.

మిరప పొలాల పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మిరపలో సమగ్ర యాజమాన్య చర్యలతో అన్ని రకాల తెగుళ్ల అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు అన్నారు. శనివారం నరసరావుపేట మండలం లోని పమిడిమర్రు గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మిరప పొలాలను పరిశీలించారు. ఎండు తెగులు నివారణ రైతులు విధిగా పంట మార్పిడి, పశువుల ఎరువు చల్లాలని సూచించారు. తెల్ల దోమ, నల్ల తామర పురుగు నివారణకు ఎకరాకు 20 చొప్పున పసుపు, నీలం రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయడం ద్వారా వైరస్ తెగులు ఉధతి అరికట్టవచ్చన్నారు. మిరపలో తెగులు, పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడులను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. సుడోమోనోస్ ఆర్క మైక్రోబియల్ కన్సర్షియం వాడకం ద్వారా మిరపలో ఎండు తెగులును నివారించడంతో పాటు మొక్కలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నరసరావుపేట మండల ఉద్యాన అధికారి షేక్. నబీ రసూల్, గ్రామ ఉద్యాన సహాయకులు ఆంజనేయులు, కష్ణ, రామాంజమ్మ, వరలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

పెదనందిపాడులో స్వచ్ఛత ర్యాలీ

ప్రజాశక్తి - పెదనందిపాడు : స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో భాగం గా శనివారం పెదనందిపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి పి.శ్వేత ఆధ్వర్యంలో గ్రామంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. చేయి చేయి కలుపుదాం - స్వచ్ఛ పెదనందిపాడు సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద తడి చెత్త , పొడి చెత్త విడివిడిగా డబ్బాలలో వేయాలి అన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధం అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి, ఏపిఎం ఎమ్ సుబ్బారావు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బొల్లాపల్లి (వినుకొండ)

పరిసరాల పరిశుభ్రతవనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించుకోవచ్చని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్రలో భాగంగా వినుకొండ పరిసరాలను పరిశుభ్రం చేయించి స్వచ్ఛ వినుకొండకు తీర్చిదిద్దుటమే లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రాష్ట్రంలో పేరుకు పోయిన లక్షల టన్నుల చెత్తను తొలగిస్తూ ఇప్పటికీ 90 శాతం పూర్తి చేసిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చెత్త సేకరణ వాహనాన్ని ఆయన ప్రారంభించారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు 2025లో భాగంగా ప్రత్తిపాడు మండలంలోని తిక్కిరెడ్డిపాలెం గ్రామము జిల్లా పరిషత్ పాఠశాల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యుత్ పొదుపు చేయడం వలన కలిగే ప్రయో జనాలు గురించి ఏఈ సాంబశివరావు తెలిపారు. సర్పంచి మాకినేని జగన్ మోహన్ రావు ప్రధానోపాధ్యా యులు శ్రీనివాసరావు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెదకూరపాడు

తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు, 75 తాళ్లూరులో తెలుగుదేశం పార్టీ పటిష్టతకు అహరాహం కృషి చేస్తున్న పార్టీ వీరాభిమాని రావులపాటి అనిల్ అకాల మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. అనిల్ మతదేహాన్ని శనివారం గుంటూరు జిజిహెచ్‌లో సందర్శించారు. వారి వెంట కూటమి నేతలు జంగాల ప్రసాద్, బలుసు పాటి సాంబశివరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి గోగులపాటి కోటేశ్వరరావులు మార్చురీలో ఉన్న అనిల్ మతదేహాన్ని దర్శించి నివాళులర్పించారు.

విద్యార్థులతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఏంటిఎంసి కమిషనర్ ఎస్ కేఅలీమ్‌బాష, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడారు. ఆత్మకూరు కంపోస్ట్ షెడ్ నుంచి ఉత్పత్తి కాబడిన వర్మి కంపోస్ట్ ప్రదర్శన, 263 కిలోల కంపోస్ట్ అమ్మకము జరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అడిషనల్ కమిషనరు కె.శకుంతల, డిప్యూటీ కమిషనరు బి. శ్రీకాంత్, అసిస్టెంట్ కమీషనరు పి. శ్రీనివాసరావు, సెక్రటరీ డి. శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, స్వయం సహా యక సంఘాల సభ్యులు, స్వచ్ఛ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండల కేంద్రమైన ఫిరంగిపురంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు సెయింట్ పాల్స్ హైస్కూల్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. విద్యార్థులు, మండలాధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మనం నివసించే గృహంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ టి.కేశవరావు, టిడిపి మండల ప్రెసిడెంట్ ఎం. చిన్న నరసింహారావు, ఫిరంగిపురం సర్పంచ్ మేడా బాబు, టిడిపి ప్రెసిడెంట్ జిలాని, జిల్లా నాయకులు షేక్‌ఇమామ్ ఖాజావలీ, తహశీల్దార్ జె.ప్రసాద్‌రావు ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం మండలస్థాయి అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బొల్లాపల్లి (వినుకొండ)

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శివాపురం చీకటి గల పాలెం మోడల్ స్కూల్ గ్రామంలో ఈరోజు స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎంపిటివో పుట్టా రెడ్డి గారు ప్రతిజ్ఞ చేయించినారు పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానము చేస్తానని పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ను సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని పరిసరాలు నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి మరియు వాణిజ్య అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందర్ రెడ్డి బాలకోటేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రావు పంచాయతీ అభివద్ధి అధికారులు కరిముల్లా బిఎ కె జిలాని మోడల్ స్కూల్ టీచర్స్ హెచ్ఎం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ పోస్టుకు స్పందించిన జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎక్స్‌లో చేసిన ట్విట్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు స్పందించారు. వినుకొండ పట్టణం ఆశా థియేటర్ పక్కన ప్రాంత ప్రజలు రెండు రోజుల కిందట తమ వీధిలో రోడ్డు 6 అడుగులు ఉందని, దానిలో నాలుగడుగుల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయని, రెండు అడుగులు రోడ్డులో రాకపోకలు ఇబ్బందిగా ఉందని, వద్ధులు నడవలేక కింద పడుతున్నారని మా వీధి సమస్యను వెంటనే పరిష్కరించా లంటూ మంత్రి లోకేష్‌కు ట్విట్ చేశారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు గారిని అభ్యర్థిస్తూ ట్వీట్ చేశారు. లోకేష్ బాబు ట్విట్ కు స్పందించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు శనివారం ఇరుకు రోడ్డును సందర్శించారు. ఆ ప్రాంత మహిళలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను మరో చోటికి మార్చాలని మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల్ నిర్మాణం చేపట్టి వారం రోజుల్లో రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్లు మారుస్తామని అధికారం తెలిపారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెల నిర్మాణానికి రూ. 2.06 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని, వారం రోజుల్లో సమస్య పరిష్కారం జరుగుతుందని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రజలకు హామీ ఇచ్చారు. సమస్యపై స్పందించిన మంత్రి లోకేష్ బాబుకు, మా ప్రాంతానికి వచ్చి రోడ్డు సందర్శించి సమస్య పరిష్కారానికి అధికారులను ఆదేశించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులకు ప్రజలు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

చలికి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సత్తెనపల్లి పట్టణంలో అమరావతి సేవ సమితి సభ్యులు శుక్రవారం రాత్రి దాదాపు 30 మంది నిరాశ్రయులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. తాలూకా సెంటర్, రైల్వే స్టేషన్ దగ్గర, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, పలు ప్రాంతాలలోని అనాథలకు, యాచకులకు సేవ సమితి సభ్యులు దుప్పట్లను పంపిణీ చేశారు. అమరావతి సేవా సమితి అధ్యక్షులు గొల్లపల్లి వీరాంజనేయులు మాట్లాడుతూ గొల్లపల్లి అంకమ్మరావు ఆర్థిక సహకరించారని అన్నారు. సమితి సభ్యులు సుదర్శన్, నందు, చందు, పండు, వినయ్ పాల్గొన్నారు

బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

ప్రజాశక్తి పెదకూరపాడు

బాల్య వివాహాలు చేయటం చట్ట విరుద్ధమని పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించబడుతుందన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇమామ్బీ మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శిలు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆకలి లేని సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి - పెదకూరపాడు

అన్నం పరబ్రహ్మ స్వరూపమని వృథా చేయవద్దని,ఆకలి లేని సమాజమే లక్ష్యంగా అన్నార్తులను ఆదుకోవాలని,జన చైతన్య సమితి(జె సి ఎస్) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బోరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ టీమ్ కు తెలిపారు. మిగిలిన భోజనాన్ని సేకరించి పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో శనివారం జెసిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు, కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక ఉన్నారు.